# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 16-10-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:223 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## 33 జిల్లాల యాత్రకు కవిత

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన తండ్రి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫొటో లేకుండానే రాష్ట్రవ్యాప్త యాత్రకు సిద్ధం కావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 'సామాజిక తెలంగాణ' లక్ష్యంగా, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఫొటోతో ప్రజల్లోకి వెళ్లాలని ఆమె నిర్ణయించుకోవడం కొత్త రాజకీయ సమీకరణాలకు దారితీస్తుందన్న అంచనాలు వెలువడుతున్నాయి.






## పాక్-ఆఫ్ఘన్ సరిహద్దులో మళ్లీ కాల్పుల మోత

- పాక్-ఆఫ్ఘన్ సరిహద్దులో మళ్లీ కాల్పులు
- ఆఫ్ఘన్ సైనిక పోస్టులు, ట్యాంకులను ధ్వంసం చేసిన పాక్ సైన్యం
- తమపై రెచ్చగొట్టేలా కాల్పులు జరిపారని పాకిస్థాన్ ఆరోపణ

అక్టోబర్15,(నిజం చెపుతాం)

పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల మధ్య సరిహద్దు వివాదం మళ్లీ భగ్గుమంది. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని కుర్రం సెక్టార్‌లో ఈ తెల్లవారుజామున ఇరు దేశాల సైనికుల మధ్య తీవ్రస్థాయిలో కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ దాడుల్లో ఆఫ్ఘన్ సైన్యానికి చెందిన పలు ట్యాంకులు, సైనిక పోస్టులు ధ్వంసమైనట్లు పాకిస్థాన్ మీడియా వెల్లడించింది.పాక్ భద్రతా వర్గాల సమాచారం ప్రకారం ఆఫ్ఘన్ తాలిబన్ దళాలు, తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులు కలిసి తమ సైనిక పోస్టులపై ఎలాంటి రెచ్చగొట్టే చర్యలు లేకుండా కాల్పులకు తెగబడ్డారని పాకిస్థాన్ ఆరోపించింది. దీంతో పాక్ సైన్యం పూర్తిస్థాయిలో, తీవ్రంగా ప్రతిస్పందించిందని అక్కడి ప్రభుత్వ మీడియా సంస్థ పీటీవీ న్యూస్ నివేదించింది. పాక్ జరిపిన ఎదురుదాడుల్లో ఆఫ్ఘన్ సైనిక పోస్టులు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఒక ట్యాంకు మంటల్లో కాలిపోయిందని, దీంతో తాలిబన్ సైనికులు తమ స్థావరాల నుంచి పారిపోయారని పాక్ మీడియా పేర్కొంది.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపును ఆపలేరు...

### - రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్

- ఓటర్ జాబితాలో తప్పులుంటే బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణం
- కాంగ్రెస్ జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ బస్తీవాసులకు అందుబాటులో ఉంటారు
- - సెప్టెంబర్ 2న ఒకే రోజు 12 వేలకు పైగా దొంగ ఓట్లను నమోదు



హైదరాబాద్,అక్టోబర్15,(నిజం చెపుతాం)

మొన్నటివరకు అధికారంలో ఉన్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుఅన్నారు. ఓటరు జాబితాలో తప్పులుంటే బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని మంత్రి శ్రీధర్ బాబు ఆరోపించారు. కాంగ్రెస్ జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్( బస్తీవాసులకు అందుబాటులో ఉంటారని శ్రీధర్ బాబు వెల్లడించారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపును ఎవరూ ఆపలేరని శ్రీధర్ బాబు తేల్చిచెప్పారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ దొంగ ఓట్ల నమోదు చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపిస్తున్నారు. 2023 ఎన్నికల నుండి 2025 నాటికి 23 వేల ఓట్లు పెరిగినట్లు ఎన్నికల కమిషన్ చెబుతున్నదని, రెండేళ్లు కూడా తిరగకుండా 23 వేల ఓట్లు ఎలా పెరిగాయని మాకు అనుమానం వచ్చి ఎంక్వయిరీ చేసామని కేటీఆర్ స్పష్టం చేశారు.సెప్టెంబర్ 2న ఒకే రోజు 12 వేలకు పైగా దొంగ ఓట్లను నమోదు చేశారని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. అయితే, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్ 2025 అక్టోబర్ 17 శుక్రవారం ఉదయం 11 గంటలకు నామినేషన్ దాఖలు చేయనున్నారని కాంగ్రెస్ పార్టీ తెలిపింది. కాగా, బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ అభ్యర్థి మాగంటి సునీత బుధవారం నాడు షేక్ పేట తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేశారు. నిన్నటి వరకు ఉత్కంఠ రేపిన బీజేపీ జూబ్లీహిల్స్ అభ్యర్థిపై నేడు తెరపడింది. బీజేపీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బరిలో అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డిని బీజేపీ అధిష్ఠానం బరిలోకి దింపింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో త్రిముఖ పోరు ఉంటుందని బీజేపీ నేతలు అంటున్నారు.




## ఏపీ హైకోర్టుకు వస్తున్న ముగ్గురు న్యాయమూర్తులు

- ఇద్దరు న్యాయమూర్తులు మానవేంద్రనాథ్ రాయ్, రమేశ్ ఏపీకి చెందిన వారే
- పశ్చిమ బెంగాల్ కు చెందిన జస్టిస్ సుభేందు సామంత తొలిసారిగా ఏపీకి
- సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సులను ఆమోదించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

అమరావతి,అక్టోబర్15,(నిజం చెపుతాం)

ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ముగ్గురు న్యాయమూర్తుల బదిలీకి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోద ముద్ర వేశారు. జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ దొనాడి రమేశ్, జస్టిస్ సుభేందు సామంత ఏపీ హైకోర్టులో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖ నిన్న అధికారిక నోటిఫికేషన్ జారీ చేసింది. వీరి రాకతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 33కి చేరనుంది.




## అమెజాన్‌లో మళ్లీ ఉద్యోగాల కోత

- హెచ్ఆర్ విభాగంలో 15 శాతం ఉద్యోగుల తొలగింపు యోచన
- కృత్రిమ మేధ (ఏఐ)పై భారీ పెట్టుబడులే దీనికి కారణం
- ఏఐ వాడకంతో సామర్థ్యం పెరుగుతుందని సీఈవో ఆండీ జెస్సీ వెల్లడి

అక్టోబర్15,(నిజం చెపుతాం)

ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ మరోసారి ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈసారి సంస్థలోని మానవ వనరుల (హెచ్ఆర్) విభాగంలో దాదాపు 15 శాతం మంది ఉద్యోగులపై వేటు వేయాలని యోచిస్తున్నట్లు సమాచారం

## బీసీ బంద్‌కు బీఆర్ఎస్ మద్దతు

- బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ గుర్తింపు పొందేందుకు ఐక్యంగా, అన్ని పార్టీలతో కలిసి కృషి చేయాలి
- సామాజిక న్యాయం కోసం బీజేపీ, కాంగ్రెస్ రెండూ రాజకీయాలకు అతీతంగా ఎదగాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,అక్టోబర్15,(నిజం చెపుతాం)

ఈనెల 18వ తేదీన బీసీ సంఘాలు జరపనున్న బంద్‌కు మద్దతు కోరుతూ భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని బీసీ సంఘాల నేతలు మరియు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య కలిశారు. ఈ సమావేశంలో బీసీ సంఘాల ప్రతినిధులతో పాటు పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం మాదిరిగానే వెనుకబడిన తరగతుల (బీసీ)



రిజర్వేషన్లకు రాజ్యాంగ గుర్తింపు పొందేందుకు ఐక్యంగా, అన్ని పార్టీలతో కలిసి కృషి చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం కోసం బీజేపీ, కాంగ్రెస్ రెండూ రాజకీయాలకు అతీతంగా ఎదగాలని ఆయన కోరారు.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్

- రెండు రోజుల పాట నష్టాలు నమోదు చేసిన సూచీలు
- కనిష్ఠాల వద్ద కొనుగోళ్లకు మదుపరుల మొగ్గు

దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాలతో ముగిశాయి. వరుసగా రెండు రోజుల పాటు నష్టాలను చవిచూసిన సూచీలు ఈ రోజు పుంజుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటికీ దేశీయ సూచీలు లాభాలను ఆర్జించాయి.



## ప్రధాని పర్యటనను విజయవంతం చేద్దాం

- శ్రీశైలం, కర్నూలులో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న ప్రధాని
- పర్యటనను విజయవంతం చేయాలని నేతలకు సీఎం చంద్రబాబు పిలుపు

అమరావతి,అక్టోబర్15,(నిజం చెపుతాం)

ప్రధాని నరేంద్ర మోదీ గురువారం చేపట్టనున్న శ్రీశైలం, కర్నూలు పర్యటనలను అత్యంత విజయవంతం చేయాలని సీఎం చంద్రబాబు కూటమి నేతలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఆయన మంత్రులు, నంద్యాల, కర్నూలు జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.



## గాజా వీధుల్లో రక్తపాతం

- ఇజ్రాయెల్‌తో కాల్పుల విరమణ తర్వాత గాజాలో కొత్త ఘర్షణలు
- ప్రత్యర్థి పాలస్తీనియన్ వర్గాలపై దృష్టి సారించిన హమాస్

అక్టోబర్15,(నిజం చెపుతాం)

ఇజ్రాయెల్‌తో కాల్పుల విరమణ ఒప్పందం గాజా ప్రజలకు ఊరటనిస్తుందనుకుంటే, అంతలోనే మరో కొత్త సంక్షోభం మొదలైంది. హమాస్ సాయుధ గ్రూపు ఇప్పుడు తన దృష్టిని అంతర్గత శత్రువులపైకి మళ్లించింది. గాజాపై తిరిగి పూర్తి పట్టు సాధించేందుకు ప్రత్యర్థి వర్గాలను ఏరివేసే పనికి పూనుకుంది.

## ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో భారీగా లొంగిపోయిన మావోయిస్టులు

- పోలీసుల ఎదుట లొంగిపోయిన వారిలో 27 మంది క్రియాశీలక సభ్యులు
- లొంగిపోయిన వారిలో 10 మంది మహిళలు, 17 మంది పురుషులు
- - వీరిపై మొత్తం రూ. 50 లక్షల రివార్డు ఉన్నట్లు వెల్లడి

అక్టోబర్15,(నిజం చెపుతాం)



ఛత్తీస్‌గఢ్‌లో వామపక్ష తీవ్రవాద నిర్మూలన ప్రయత్నాల్లో భాగంగా భద్రతా బలగాలకు భారీ విజయం లభించింది. సుక్మా జిల్లాలో బుధవారం ఏకంగా 27 మంది క్రియాశీలక మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో నిషేధిత సీపీఐ (మావోయిస్ట్) సంస్థకు చెందిన అత్యంత ప్రమాదకరమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) బెటాలియన్-01కు చెందిన ఇద్దరు కీలక సభ్యులు కూడా ఉండటం గమనార్హం.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత నామినేషన్

- వెంట కేటీఆర్, ముఖ్యనేతలు
- సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ తీవ్ర ప్రయత్నం



హైదరాబాద్,అక్టోబర్15,(నిజం చెపుతాం)

జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గానికి జరగనున్న ఉపఎన్నికల ప్రక్రియ వేడెక్కింది. బీఆర్ఎస్ పార్టీ తరఫున అభ్యర్థిగా దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అర్ధాంగి మాగంటి సునీత తన నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఇతర ముఖ్య నేతలతో కలిసి ఆమె షేక్‌పేట్ తహసీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి తొలి సెట్ నామినేషన్ పత్రాలను సమర్పించారు.

# కండరాల క్షీణిత బాధితులకు తహసిల్దార్ చేతుల మీదుగా నిత్యవసర సరుకులు పంపిణీ..





చౌటుప్పల్,అక్టోబర్15 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్ హాల్ లో సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు చెందిన కర్నాటి స్వప్న అనిల్ దంపతుల సహకారంతోని చౌటుప్పల్ చుట్టూరా ఉన్న 50 మంది కండరాల క్షీణత,వెన్నుముక మరియు తీవ్ర వైకల్యం కలిగిన దివ్యాంగులకు ఒక్కొక్కరికి 2000 రూపాయలు విలువచేసే నిత్యవసర సరుకులను ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక తహసిల్దార్ మీరాబాయి చేతుల మీదుగా పంపిణీ చేశారు.సొసైటీ అధ్యక్షులు బాలకృష్ణ కత్తుల మాట్లాడుతూ.. బాధితుల సమస్యలు వివరిస్తూ నిత్య నరకయాతన ఒకరి మీద ఆధారపడి జీవించే జీవనశైలి ఒకరి సహకారం లేనిది కాలు చేయి కూడా కదపలేని పరిస్థితి సొంతంగా ఏ పని చేయలేరని వివరించారు.ఈ నిత్యవసర సరుకులతో దీపావళి పండుగ ముందే వచ్చిందని దివ్యాంగులు సంబరపడ్డారు.జీవితంపై భరోసా కల్పించిన మనసున్న దాతకు కృతజ్ఞత తెలిపారు.అలాగే తహసిల్దార్ కు కొంత స్థలం మా బాధితుల కోసం కేటాయించాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మీరాబాయి మాట్లాడుతూ... ధైర్యంగా ఉండండి.అధైర్య పడొద్దు, చదువుకునే వాళ్లు ఇంకా బాగా చదవండి చదివే మనకు మన ఎదుగుదలకు ఉపయోగపడుతుంది మీరు కోరినట్టుగా స్థలం ఇప్పించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎక్కువ సంఖ్యలో దివ్యాంగులు,కోఆర్డినేటర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టే రద్దు చేయాలి

**-బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టం చేసి అమలు చేయాలి**
**-బీసీ రిజర్వేషన్లపై బిజెపి ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి**
**-సిపిఐ**



వలిగొండ అక్టోబర్ 15 (నిజం చెపుతాం)మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలుపు మేరకు బుధవారం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి అధ్యక్షతన వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిసి బిల్లును ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద హైకోర్టు స్టే విధించడంతో రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 18న "బందు ఫర్ జస్టిస్" పేరుతో రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన బంధు పిలుపులో సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని అన్నారు. బీసీ సంఘం జిల్లా నాయకులు సాయిని యాదగిరి, శీలం స్వామి తెలంగాణ ఉద్యమకారులు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంయుక్తంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కులగణన, సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. బీజేపీ కులతత్వ, మనువాద పార్టీ అయినందున, కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలని, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు రావాల్సిన హక్కులన్నింటినీ కాలరాస్తున్నదని ధ్వజమెత్తారు. బీసీల పట్ల బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదివ షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎలగందుల అంజయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, పట్టణ కార్యదర్శి సల్వాది రవీందర్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు మారోజు నరసిమాచారి, మండల సమితి సభ్యులు బొడిగే సుదర్శన్, నరిగ యాదయ్య, కట్ల యాదగిరి, మచ్చ లక్ష్మీనారాయణ, సలిగంజి కృష్ణకుమార్, బరిసెట్టి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ శిక్షణ కార్యక్రమం







**- సి.పి.ఆర్ పై అందరికీ అవగాహన కలిగి ఉండాలి**
**- అత్యవసర సమయంలో ఎవరికైనా గుండె పోటు వచ్చినప్పుడు సిపిఆర్ శిక్షణ చాలా అవసరం..?**
**-డాక్టర్ హేమంత్ కుమార్..**

మోటకొండూరు: అక్టోబర్ 15(నిజం చెపుతాం)మోటకొండూరు మండల కేంద్రంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం సిపిఆర్ (కార్డియో పల్మనరీ రెససి టేషన్) అవగాహనలో భాగంగా మండల ఉద్యోగులకు ఆరోగ్య వైద్య సిబ్బందికి,ఆశలకు శిక్షణ ఇవ్వడం జరిగినది. ఇది అందరికీ అవసరము అని డాక్టర్ హేమంత్ అన్నారు. ఆకస్మిక గుండెపోటు వచ్చినప్పుడు అత్యవసర వైద్య చికిత్స ద్వారా గుండె తిరిగి కొట్టుకునే వరకు సిపిఆర్...మెదడు మరియు ఇతర అవయవాలకు ఆక్సిజన్ అధికంగా ఉన్న రక్తాన్ని ప్రవహించేలా చేస్తుంది. గుండె ఆగిపోయినప్పుడు శరీరానికి ఆక్సిజన్ అధికంగా ఉన్న రక్తము లభించదు. ఆక్సిజన్ అధికంగా ఉన్న రక్తం లేకపోవడం వల్ల కొన్ని నిమిషాలలో మెదడు దెబ్బతింటుంది. అందువల్ల సిపిఆర్ అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమని,ఎలా సిపిఆర్ చేయాలో శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇందిరా,ఎంపీ.ఓ.చంద్రశేఖర్ పంచాయతీ సెక్రటరీలు, ఏ.ఎస్.ఐ మల్లేశం వారి సిబ్బంది,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి డాక్టర్ హారిక,పార్వతమ్మ ఎం.ఎల్ హెచ్.పి,హెచ్.ఎస్ అంజుమ్,స్టాఫ్ నర్స్ కవిత,ల్యాబ్ టెక్నీషియన్ సురేష్,ఎల్డిసి సందీప్,ఫార్మసిస్ట్ జగదీష్,ఉప కేంద్రాల ఆరోగ్య కార్యకర్తలు,వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు,ఇతరులు పాల్గొన్నారని,ఆరోగ్య విస్తరణ అధికారి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

జడ్చర్ల అక్టోబర్ 15, (నిజం చెపుతాం)కొడుగల్ గ్రామం లోని మక్తపల్లిలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశానుసారం బుధవారం అక్షరాలా ఇరవై నాలుగు లక్షల రూపాయల ముడా ఫండ్ ద్వారా సీసీ రోడ్డు , అండర్ గ్రౌండ్ డ్రైనేజి వర్క్ లను ప్రారంభిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీశైలం , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు . రఘుమా రెడ్డి, లక్ష్మారెడ్డి, రామస్వామి గౌడ్, నర్సిములు, బాలరాజ్ గౌడ్, . సాయిరెడ్డి , సుధాకర్ రెడ్డి, బండ కృష్ణయ్య, రాంజీ నాయక్ , వీరాస్వామి, సుధాకర్, శంకర్ నాయక్, చెన్నయ్య, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు...



# రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: అక్టోబర్ 15(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) భువనగిరి మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి డిమాండ్ చేశారు. బుధవారం ఐద్వా భువనగిరి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సుందరయ్య భవన్ భువనగిరిలో జరగగా ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మహిళకు నెలకు 2500 చెల్లిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటి వరకు అమలు చేయలేదని అన్నారు. కళ్యాణలక్ష్మి ద్వారా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామన్నా హామీని కూడా మరిచారని విమర్శించారు. అన్ని రకాల పెన్షన్స్ కూడా పెంచి ఇస్తామని చెప్పి మాట తప్పారని అన్నారు. గ్యాస్ సబ్సిడీ కూడా అందించడం లేదని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల పైన దాడులు, దౌర్జన్యాలు,హత్యలు,అత్యాచారాలు పెరిగాయని ఆవేదన వెలిబుచ్చారు.మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తెచ్చి భారత రాజ్యాంగంలో ఉన్న మహిళల హక్కులను కాలరాయాలని చూస్తున్నారని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా మహిళలు ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని నాగమణి పిలుపునిచ్చారు.మండల వ్యాప్తంగా గ్రామస్థాయిలో మహిళల సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం రానున్న కాలంలో గ్రామ కమిటీల నిర్మాణం ద్వారా ఉద్యమాలు,పోరాటాలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షురాలు రాసాల నిర్మల అధ్యక్షత వహించగా ఇంకా ఈ సమావేశంలో మండల నాయకురాలు కొండ హైమావతి,అన్నంపట్ల బాలమని తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 18న బీసీ బంద్ ను జయప్రదం చేయండి.. బీసీ జాక్...



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: అక్టోబర్ 15(నిజం చెపుతాం) బీసీ రిజర్వేషన్లు సాధన విషయంలో ప్రజలందరూ పాల్గొని ఈనెల 18న జరపతలపెట్టిన బీసీ బందుని విజయవంతం చేయాలని బీసీ సంఘాల సమన్వయ సంఘం జాక్ కోరింది. స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో వివిధ రాజకీయ పార్టీల బిసి నేతలు,బీసీ సంక్షేమ సంఘం నాయకులు,బీసీ కులాల నేతలు సమన్వయ కర్తలు మెరుగు మధు,మాటూరి అశోక్ ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఈ నెల 18న జరగనున్న తెలంగాణ బిసి బంద్ ను యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని వక్తలు ఏకగ్రీవ తీర్మానం చేశారు.జిల్లాలోని వ్యాపార సంఘాలు,విద్యాసంస్థల యాజమాన్యాలు బందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో తమ తమ పార్టీల నుండి పూర్తి సహకారం అందిస్తామని బందులో పాల్గొంటామని బిజెపి,కాంగ్రెస్,సిపిఎం,సిపిఐ,బిఆర్ఎస్,టిపీఎస్ పార్టీలను నాయకులు అన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శిలు పెంట నరసింహ,అథీకం లక్ష్మీనారాయణ,కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్,బిజెపి జిల్లా నాయకులు సుర్వి శ్రీనివాస్ గౌడ్,దేవరకొండ నరసింహాచారి,పిట్టల బాలరాజు,టిఆర్ఎస్ నాయకులు బీరు మల్లయ్య,ఏనబోయిన ఆంజనేయులు,సిపిఐ నాయకులు ఏశాల అశోక్,సిపిఎం మాయ కృష్ణ,ప్రైవేట్ డిగ్రీ కళాశాల నాయకులు చిక్కా ప్రభాకర్,దరిపల్లి ప్రవీణ్,పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్క వెంకటేశ్వర్లు,మేర సంఘం కీర్తి సత్యనారాయణ,పట్టు సంఘం కుమార్ విక్రమ్,కుమ్మర సంఘం గోపాల్,ముదిరాజ్ సంఘం సాధు విజయకుమార్,వంజరి సంగం కలియా నాగరాజు,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి,బీసీ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బాబురావు గొట్టిపాముల,యాదవ సంఘం కనక బాలకృష్ణ, రజక సంఘం సిరికొండ శివ,ఎంబీసీ జిల్లా అధ్యక్షులు కొత్త బాలరాజు,బీసీ సంఘం నాయకులు సాయిని యాదగిరి,పేరపు రాములు,ఎరుకల వెంకటేష్ గౌడ్,అశోకా చారి,అమృతం సత్యనారాయణ,మాటూరు బాలేశ్వర్,రామ్మూర్తి,రేఖల ఆనందం,మాటూరు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

**- మెస్,కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలి**
**- సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయాలి**
**- ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:అక్టోబర్ 15(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలకు తక్షణమే నిధులు విడుదల చేయాలని,విద్యార్థుల చదువుకు ఆటకం కాకుండా బకాయిలను తక్షణమే విడుదల చేయాలని,పెండింగ్లో ఉన్న మిస్ కాస్మోటీ ఛార్జీలు విడుదల చేయాలని సంక్షేమ హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం రోజున భువనగిరిలోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మెడబోయిన మమత హాజరై మాట్లాడుతూ...పేద విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ విద్యను అందించేం దుకు గత 25 క్రితం బెస్ట్ అవైలబుట్ స్కీంను ప్రవేశపెట్టాతన్నారు. ప్రాథమిక తరగతిలో ఒక్కో విద్యార్థికి ఏటా రూ.28.000,ప్రాథమికోన్నత తరగతిలో వసతితో కలిసి రూ.42,000 చొప్పున చెల్లిస్తారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఎంపిక చేసిన 230 ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య,భోజనం,పుస్తకాలు,బట్టలు,వసతి కల్పిస్తున్నారాని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిధులను చెల్లించడం వలన ఈ పథకం సజావుగా సాగుతూ వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 180 కోట్ల రూపాయలను ప్రైవేటు పాఠశాలలకు బకాయి పడిందని అన్నారు. విద్యార్థి సంఘాలు గత ఏడాది కాలంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా కాలయాపన చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బకాయిలను చెల్లించకపోవడంతో ఈ పథకంలోని విద్యార్థులకు విద్యతో పాటు భోజనం, వసతి కల్పించలేకపోతున్నామని ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తూ అక్టోబర్ 6 నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించేంతవరకు ఎస్సీ ఎస్టీ విద్యార్థులను పాఠశాలల్లోకి అనుమతించక పోవడంతో పాఠశాలల బయటే పిల్లలు వారి తల్లిదండ్రులు పడిగాపులు కాస్తున్నారని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 26 వేల మంది దళిత,గిరిజన విద్యార్థులు చదువుకు దూరమై రోడ్డున పడ్డా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీసం మానవత్వం లేకుండా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి అధికార బలంతో కాంట్రాక్టర్లు,బడా బాబులకు వేలకోట్ల రూపాయలు నిధులను విడుదల చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం దళిత,గిరిజన పేద విద్యార్థుల ఫీజులు చెల్లించకపోవడం అత్యంత బాధాకరమైన విషయం. బెస్ట్ అవైలబుల్ స్కీము చరిత్రలోనే ఎస్టీ,ఎస్సీ విద్యార్థులకు ఇలాంటి అవమానం ఎదు రుకావడం రాష్ట్రంలో ఇదే మొదటిసారి కావడం గమనార్హం. గత వారం రోజులనుగా పాఠశాలలకు వెళ్లకుండా రోడ్డున పడ్డ దళిత గిరిజన విద్యార్థులకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేయడంలో ఆర్థిక శాఖ,సాంఘిక సంక్షేమ శాఖ,గిరిజన శాఖా మంత్రులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.దళిత,గిరిజన శాసనసభ్యులు తక్షణం స్పందించి బకాయిలను విడుదల చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేస్తున్నాము.అదేవిధంగా సంక్షేమ హాస్టల్లో ఇప్పటికీ దుస్తులు పంపిణీ చేయలేదు గత ఆరు నెలల గత నెలల నుండి కాస్మోడి చార్జీలు విడుదల కాక విద్యార్థులు హాస్టల్ బార్డర్లు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు తక్షణమే సంక్షేమ హాస్టలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు,జిల్లా ఉపాధ్యక్షులు ధరావత్ జగన్,హిందురాణి,పుట్టల ఉదయ్,జిల్లా కమిటీ సభ్యులు నేహాల్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.


# ఎన్టిపిసి అధికారులతో.. అభివృద్ధి పనుల పై సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే



రామగుండం అక్టోబర్ 15 (నిజం న్యూస్) రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ ఎన్టిపిసి జ్యోతిభవన్లో ఎన్టిపిసి అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా.. రామగుండం నియోజకవర్గంలోని,ఎన్ టి పి సి పరిసర ప్రాంతాల్లో రోడ్లు,డ్రైన్లు,వీధి లైట్లు మరియు ఇతర అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష చేశారు.అధికారులు చేపట్టిన పనుల వివరాలు సవివరంగా తెలుసుకుని, పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు సమర్థవంతంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో..ఎన్టిపిసి సీనియర్ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యాన్ని 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలి.



**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

రామగుండం అక్టోబర్ 15, (నిజం న్యూస్) ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముందుగానే ప్రారంభించేలా ప్రణాళికధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని 24 గంటలలో మద్దతు ధరకు కొనుగోలు చేసి, రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో వానాకాలం పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ డి. వేణు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముందుగానే ఓపెన్ చేయాలని,ఒకేసారి ధాన్యం భారీగా రాకుండా క్రమ పద్ధతిలో వచ్చేలా చూడాలని అన్నారు. మన కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే మద్దతు ధరకు కొనుగోలు చేసి,24 గంటల లోగా రైస్ మిల్లులకు తరలించి ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి వేగవంతంగా జరిగేలా పటిష్ట వ్యవస్థను పౌరసరఫరాల సంస్థ సిద్ధం చేయాలని అన్నారు.కొనుగోలు కేంద్రం,రైస్ మిల్లుల వద్ద హమాలీల కొరత రాకుండా చూడాలని అన్నారు. ప్రతి మండలంలో హార్వెస్టర్లతో వ్యవసాయ విస్తరణ అధికారులు సమావేశం నిర్వహించి వరి కోతల సమయంలో పాటించాల్సిన నిబంధనల గురించి అవగాహన కల్పించాలని అన్నారు. నవంబర్ చివరి వరకు పెద్దపల్లి జిల్లాలో 2 లక్షల పైగా మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసేలా కార్యాచరణ ఉండాలని అన్నారు.నవంబర్ నెలలో.. ప్రతిరోజు మన పెద్దపల్లి జిల్లాలో 10 నుంచి 12 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.అకాల వర్షాలు కురిసే సమయంలో టార్పాలిన్ కవర్లతో ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో.. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీధర్,జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్పర్సన్ సుడిగాలి పర్యటన



జడ్చర్ల అక్టోబర్ 15 (నిజం చెపుతాం) ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆదేశానుసారం ఈ రోజు మున్సిపల్ ఏఈ, మరియు వర్క్ ఇన్స్పెక్టర్ లను వెంట పెట్టుకొని 3 వ వార్డు మరియు 17వ వార్డు లో సీసీ రోడ్స్ , మురికి కాలువలకు ఎస్టిమేట్స్‌లి వేయించిన మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, చైతన్య, కాంగ్రెస్ నాయకులు అనుప కృష్ణ, ఎర్ర ఆనంద్, అంజి రెడ్డి, మైబుబ్, నిజాం, బజ్జు, ఇక్బల్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50కేజీల బియ్యం పంపిణీ

**- ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కంది అనిల్ కుమార్ రెడ్డి**



మోటకొండూరు అక్టోబర్ 15(నిజం చెపుతాం)మోటకొండూరు మండల పరిధిలోని నాంచారిపేట గ్రామ వాస్తవ్యులు కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ రెడ్డి ఈరోజు దిల్సుఖ్నగర్ అమ్మదేవి అనాధ ఆశ్రమంలో 50 కిలోల బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...మా ఫౌండేషన్ సేవలు అనాధ ఆశ్రమాలకు ప్రాముఖ్యత ఇవ్వడం జరిగిందని మా ఇంట్లో జరిగే ప్రతి వేడుకను మేము ఆశ్రమాలతో వాళ్ల మధ్యల జరుపుకోవడం మాకు సంతృప్తిగా ఉంటుందని అన్నారు మా ఫౌండేషన్ సేవలు ఇలాంటి ఆశ్రమాలకు ఎప్పుడు అందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పచ్చిమట్ల శివ హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంకు ఘననివాళి



మచిలీపట్నం, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో. మాజీ రాష్ట్రపతి, భారతరత్న అబ్దుల్ కలాం జయంతిని బుధవారం మచిలీపట్నంలో ఘనంగా నిర్వహించారు.నేతాజీ మిత్ర మండలి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ అబ్దుల్ కలాం భారత దేశ క్షిపణి పితామహుడు అని కొనియాడారు.ఆయన నిజంగానే భారత రత్నం వంటి వారని ప్రశంసించారు.దేశ రక్షణ రంగంలో అనేక మార్పులు తీసుకు వచ్చిన గొప్ప మేధావి అని అభినందించారు.ఇస్రోలో చిరుద్యోగిగా జేరి అంచలంచెలుగా ఉన్నత స్థానానికి జేరుకున్నారని చెప్పారు.దేశ భద్రతకు అత్యున్నతమైన మిస్సైల్ ను అందించారని,దేశానికి ఆయన చేసిన సేవలను వెలకట్టలేమని అన్నారు.అందుకే ఆయన క్షిపణి పితామహుడుగా పేరు పొందారని తెలిపారు.రాష్ట్రపతి వంటి అత్యున్నతమైన పదవికే వెన్నెతెచిన మహోన్నత మైన వ్యక్తి అని చెప్పారు.యువతరానికి మార్గదర్శకులు అని,యువత కలలు కణాలని,అలాగే వాటిని సాధించుకునే వరకు పోరాటం చేయాలని మార్గనిర్దేశం చేసిన మేధావి అని అన్నారు.అటువంటి వారి జీవితం అన్ని తరాల వారికి ఆదర్శనీయమని చెప్పారు.తొలుత కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నేతాజీ మిత్ర మండలి సభ్యులు ధూళిపాళ్ల శ్రీరామచంద్ర మూర్తి, సూరిశెట్టి హరికృష్ణ,లింగం మొజెస్,కూనపురెడ్డి బ్రహ్మయ్య, కె.సుబ్బారావు, జె.పాండురంగా రావు, ఎం.సుబ్రహ్మణ్యం,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ కార్యకర్తలు




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 15 (నిజం చెపుతాం) రేవల్లి మండలం వడ్డెగేరి కి చెందిన 15 మంది టిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు బుధవారం గ్రామ నాయకులు వడ్డే శేఖర్,బాల్ రెడ్డి మండల అధ్యక్షుడు పర్వతాలు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వనపర్తి పట్టణంలోని తిరుమల హిల్స్ లో గల తన నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా టిఆర్ఎస్ పాలనలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని నేడు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మంచితనాన్ని చూసి ఆకర్షితులమైన తాము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో గోపాల్ పేట్ ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్యశీలారెడ్డి, సురేష్ గౌడ్ ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి,సివిల్ తగాదాలకు దూరంగా ఉండండి

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 15 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం రోజు జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్, ఐపీఎస్.తెలంగాణ రాష్ట్ర డి.జి.పి శ్రీ శివధర్ రెడ్డి, ఐపీఎస్.సూచనల మేరకు జిల్లా పోలీసు అధికారులతో దృశ్య సమీక్షా సమావేశం నిర్వహించారు.డి.జి.పి సూచనలు ప్రాథమిక పోలీసింగ్ %-% ప్రజలతో అనుసంధానం, వేగవంతమైన స్పందన, మరియు స్థానిక సమాచార సేకరణ.సాంకేతికత మరియు ఆధునీకరణ %-% డేటా ఆధారిత పోలీసింగ్, సైబర్ సామర్థ్యాల పెంపు, వినియోగం.శిక్షణ మరియు క్రమశిక్షణ %-% పోలీస్ బలగాల నైపుణ్యాల పెంపు, క్రమశిక్షణ పట్ల దృఢ నిబద్ధత.ప్రజలతో భాగస్వామ్యం %-% మహిళా సంఘాలు, విద్యార్థులు, మరియు మీడియాతో సమన్వయం పెంపు.పేదల సమస్యల పట్ల స్పందన %-% బలహీన వర్గాల బాధలువిని, న్యాయంగా పరిష్కరించడం.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మన కర్తవ్యం కేవలం చట్టాన్ని అమలు చేయడమే కాదు, ప్రజల్లో నమ్మకం కలిగించడం కూడా. ప్రజల విశ్వాసమే నిజమైన పోలీసింగ్ కొలమానం అని స్పష్టం చేశారు. యూనిఫార్మ్ ధరించడం ఒక గౌరవం %-% ప్రజలకు భద్రత, న్యాయం అందించడం మన బాధ్యత. అవినీతికి పాల్పడే వ్యక్తి వల్ల పోలీసు వ్యవస్థ ప్రతిష్ట దెబ్బతింటుంది కాబట్టి అవినీతికి దూరంగా ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తూ మనం తీసుకునే ప్రతి నిర్ణయం పారదర్శకంగా, న్యాయబద్ధంగా ఉండాలి. కుటుంబ వివాదాలు వచ్చినప్పుడు ప్రజలకు శాంతి, సర్దుబాటు దిశగా మార్గనిర్దేశం చేయడం కూడా పోలీసుల ధర్మం. వివాదాలను పెంచడం కాదు, పరిష్కారం చూపడం పోలీసుల విధి. ప్రతి కేసులో ప్రతి స్పందన ప్రజల పట్ల మన నిబద్ధతను ప్రతిబింబించాలి.ప్రజలు భయం లేకుండా జీవించే త్వరిత న్యాయం అందించే వ్యవస్థ, పోలీసుల పట్ల విశ్వాసం కలిగిన సమాజం %-% ఇదే మన వనపర్తి పోలీసు లక్ష్యంమని ఎస్పీ అన్నారు.ఈ దృశ్య సమీక్ష సమావేశంలో వనపర్తి జిల్లా ఎఆర్ అదనపు ఎస్పీ, శ్రీ వీరారెడ్డి, డిసిఆర్బి డీఎస్పీ, ఉమమహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాసులు, సీసీఎస్ ఎస్సై, రామరాజు, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, జిల్లా పోలీస్టేషన్ల నుండి సీఐలు, ఎస్సైలు, మహిళ పోలీసు సిబ్బంది, హొంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండండి

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 15 (నిజం చెపుతాం)మిషన్ భగీరథ పైప్ లైన్లు పగిలిపోవడం చేత మహబూబ్ నగర్ నగరంలో గత వారం రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరాలో అవరోధం ఏర్పడింది.ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు నగరంలోని 49 వార్డు లలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ, నీటి కొరత తీర్చేందుకు సహకరించాలని కోరడమైనది.నగరంలో ఎక్కడైనా బోర్లు రిపేరు ఉన్న వెంటనే వాటిని రిపేరు చేయించాలని నాయకులకు, కార్యకర్తలకు ఆదేశాలు ఇవ్వడమైనది. నగర పరిధిలో ఉన్న ప్రజలకు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అవసరమైన మేరకు నీటి సరఫరాను చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## ఘనంగా మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి





**- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 15 (నిజం చెపుతాం)బుధవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో )లో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ గా పనిచేసిన ఆయన భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరుగాంచారని గుర్తు చేశారు.1998లో భారతదేశ పోఖ్రాన్-2 అణు పరీక్షలలో సాంకేతికత పరంగా కీలక పాత్ర పోషించారని ఆయన పేర్కొన్నారు.2015 జూలై 27 న, షిల్లాంగ్‌లోనీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎమ్) లో ఉపన్యసిస్తున్న సమయంలో కలాం గారు గుండెపోటుతో మృతి చెందినట్లు ఆయన గుర్తుకు చేసుకున్నారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్ , పట్టణ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధిని పెంపొందించుకోవాలి





**- చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 15 (నిజం చెపుతాం)డిజిటల్ ఫ్లెక్సీ యాడ్స్ ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి.వనపర్తి పట్టణంలో ప్రసిద్ధి పొందిన డిజిటల్ ఫ్లెక్సీ యాడ్స్ వేదా యాడ్స్ ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.వేదా యాడ్స్ యజమాని గణేష్ ఆహ్వానం మేరకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు.చిన్నారెడ్డి మాట్లాడుతూ...గత ఏడాదిలో కస్టమర్ల విశ్వాసం,ఆశీర్వాదం వల్ల డిజిటల్ ఫ్లెక్సీ వేదా యాడ్స్ విజయవంతంగా ముందుకు సాగిందని,రాబోయే రోజుల్లో మరింత మెరుగైన ముద్రణా సేవలు అందించాలని కోరారు.కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఏఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున, వనపర్తి మండల్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు సీనియర్ నాయకులు పెద్దగూడెం బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రెడిట్ కార్డులతోనే లక్షల్లో సంపాదన

షాపింగ్ కోసమో, కొత్త ఫోన్ కొనడానికో లేక సూపర్ మార్కెట్లో సరుకులు కొనడానికో, బిల్లులు చెల్లించేందుకో క్రెడిట్ కార్డు ఉపయోగించడం సాధారణమే. క్రెడిట్ కార్డు ఉందని ఎడాపెడా ఖర్చు చేసి నెలాఖరున చెల్లించలేక తలపట్టుకునే వారు కోకొల్లలు.. అయితే, ఓ వ్యక్తి మాత్రం ఈ కార్డులతోనే లక్షల్లో సంపాదిస్తున్నాడు. అతడి దగ్గర ఒకటీ రెండు కాదు.. ఏకంగా 1,638 క్రెడిట్ కార్డులు ఉన్నాయి. అన్నీ పనిచేస్తున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక క్రెడిట్ కార్డులు పొందిన వ్యక్తిగా ఏకంగా గిన్నిస్ బుక్ లో స్థానం సంపాదించిన ఆ వ్యక్తి మన భారతీయుడే.. పేరు మనీశ్ ధమేజా. ఇన్ని వందల కార్డులు ఉన్నాయని మనీశ్ కు ఎంత అప్పు ఉందో అనుకుంటే పొరపాటే. ఒక్క కార్డుపైనా ఒక్క రూపాయి కూడా అప్పులేదు. ఎప్పటికప్పుడు అప్పు చెల్లించేస్తాడు. ఖర్చు పెట్టేందుకు బ్యాంకులు ఇచ్చిన కార్డులతోనే లక్షల్లో సంపాదిస్తున్నాడు.

# మృతుని కుటుంబ సభ్యులకు గ్రామస్తుల అండ



మాడుగుల అక్టోబర్ 15(నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన అల్లే బుచ్చయ్య గత 10 రోజుల కిందట ఉరుములు మెరుపులతో కురిసిన వర్షంలో పిడుగుపాటుతో వ్యవసాయ పొలంలో కూలీ పని చేస్తు మరణించారు.మృతునికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఒక కుమారుడు ఉన్నారు. గ్రామంలో ఏ ఆపద వచ్చిన మేమున్నామంటు గ్రామస్తులందరు రాజకీయాలకు అతీతంగా క్రౌడ్ ఫండింగ్ ద్వారా తమ వంతు ఆర్థిక సాయం అందించడంలో భాగంగా అల్లే బుచ్చయ్య కుటుంబానికి మేమున్నామంటూ 72 వేల రూపాయలను సేకరించి బుధవారం కుటుంబ సభ్యులకు గ్రామస్తులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గోవిందు నరేందర్,గోవిందు శ్రీధర్,ఉడుతల సర్వయ్య, గౌరవరం మధుసూదన్ రెడ్డి, ఉడతల లాలయ్య, ఉడుతల శ్రీనివాస్, కాసోజు బ్రహ్మచారి, కాస నారయ్య, ఉడుతల సత్తయ్య, ఉడతల నరేష్, నాగిళ్ళ మహబూబ్, కాస శివ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాగిళ్ళకు బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ కు వినతి



మాడ్గుల అక్టోబర్ 15 (నిజం చెపుతాం): మండల పరిధిలోని నాగిళ్ళ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ వెంకట నరసప్ప కు నాగిళ్ళ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందజేశారు.ఈ మేరకు అందజేసిన వినతి పత్రంలో గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రభుత్వ ఉద్యోగులు,నాగిళ్ళ సమీప గ్రామాలైన అప్పారెడ్డిపల్లి,ఫిరోజ్ నగర్, గుడి తండా,కోర్ర తండా,కాట్రా కాని తండాల నుండి నాగిళ్ళ ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక నానా ఇబ్బందులు పడుతూ కాలినడకన పాఠశాలకు చేరుకుంటున్నారు.ఈ విషయంపై ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ తక్షణమే స్పందించి గ్రామానికి ఇబ్రహీంపట్నం నుండి పాఠశాల వేళలో బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాగిళ్ల పాఠశాల అభివృద్ధి కమిటీ %ఉ% సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉడతల రమేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు వడ్త్యా సోమనాయక్, ఉడతల రాజు గౌడ్,గడల సత్యనారాయణ, గౌరవ సలహాదారుడు ఎండి జాకీర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి చాట్ల యాదగిరి, కోశాధికారి చాట్ల శ్రీను, సభ్యులు పాలకూర్ల శివ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పశువులకు గాలికుంటు టీకాలు వేయించుకోవాలి

**- రంగారెడ్డి జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షుడు బొడ్డు శంకర్..**



మాడ్గుల అక్టోబర్ 15 (నిజం చెపుతాం): పశువులలో వచ్చే గాలికుంటు వ్యాధిని నివారించేందుకు ముందస్తుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో టీకాలు వేస్తున్నట్లు ఆయన అన్నారు. అందులో భాగంగా ఇర్విన్ పశువైద్యశాలలో గాలికుంటు నివారణ టీకాలు వేశారని ఆయన చెప్పారు.ఈ అవకాశాన్ని పాడి పశువులు ఉన్న ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జేవీవో రాజారాం, గోపాలమిత్రులు వెంకటయ్య,అంజయ్య,ఎస్ రమేష్,పాడి రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



**- వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 15 (నిజం చెపుతాం)అండర్ 14,అండర్ 17 బాల,బాలికలకు నిర్వహించే ఖోఖో ,కబాడీ, వాలీబాల్ చెస్ అథ్లెటిక్స్ క్రీడలను బుధవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు అనంతరం ఒలంపిక్ జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 15 మండలాల నుంచి క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి విజేతలుగా నిలవాలని ఎమ్మెల్యే సూచించారు.ఆటల్లో గెలుపు ఓటములు సహజమని ఓటమి చెందిన విద్యార్థులు మరోసారి ప్రయత్నం చేసి విజయం సాధించేందుకు పట్టుదలతో ముందుకెళ్లాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు.మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇదే గ్రౌండ్లో తన ఆటపాటలు ఆడారని అలాంటి ఈ క్రీడా ప్రాంగణాన్ని నేడు ఎంతో అత్యాధునిక క్రీడా ప్రాంగణంగా తీర్చిదిద్దేందుకు తాను 50 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అదేవిధంగా ఇదే ఆవరణలో 15 కోట్ల రూపాయలతో జిమ్ము స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసినట్లు ఆయన పేర్కొన్నారు.శ్రీనివాసపురం శివారు 55వ సర్వే నెంబర్లు క్రీడా పాఠశాల నిర్మించుకునేందుకు సైతం ఎమ్మెల్యేగా నేను రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్గా శివసేన రెడ్డి, రాష్ట్ర క్రీడల శాఖ మంత్రిగా వాకిటి శ్రీహరి అభ్యర్థుల మేరకు క్రీడా పాఠశాల మంజూరు అయినట్లు ఎమ్మెల్యే తెలిపారు.వనపర్తిలో క్రికెట్ మైదాన నిర్మాణానికి సైతం అనుమతులు ఉన్నాయని త్వరలోనే వాటి పనులు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే తెలిపారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపైను ప్రత్యేక దృష్టి సారిస్తే దేశ విదేశాల్లోనూ మన వనపర్తి ప్రతిభను చాటి చెప్పిన వారవుతారని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు.విద్యతో పాటు క్రీడలపై దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వసతి గృహాల్లో కాస్మోటిక్ ఛార్జీలను పెంచిందని అదేవిధంగా నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు తాను సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.విద్యార్థులు ఆధునిక సమాజ పోకడలకు వెళ్లకుండా మొబైల్ ఫోన్ మత్తులో పడకుండా వారి వారి గోల్స్ ను రీచ్ అయ్యే విధంగా ఉండాలని ఆయన అన్నారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, విద్యాశాఖ అధికారులు ఆయా మండలాల క్రీడా ఉపాధ్యాయులు, విద్యార్థులు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

**- అదనపు కలెక్టర్ డి.వేణు**

**- డ్రగ్స్ నష్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలి..**





రామగుండం అక్టోబర్ 15,( నిజం న్యూస్) జిల్లాలో మాదక ద్రవ్యాలు,(డ్రగ్స్) నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మాదక ద్రవ్యాల,(డ్రగ్స్) నియంత్రణ కోసం చేపట్టిన చర్యల పై ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బనావత్ వనజ తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో..జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు,మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు,మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు,(డ్రగ్స్) వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు.భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి,చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, హాస్టల్స్ (ప్రభుత్వ,ప్రైవేట్) లలో విద్యార్థుల అలవాట్లను పర్యవేక్షించాలని,విద్యా సంస్థల పరిసర ప్రాంతాలలో ఎక్కడ డ్రగ్స్,మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు రాకుండా చూసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు,వసతి గృహాలు,గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్,మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాల పై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని,మాదక ద్రవ్యాల రవాణా,సాగు,వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స,కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు.అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య,కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ జన్మదిన వేడుకలు

**-పారిశుధ్య కార్మిక మహిళలకు చీరలను పంపిణీ.**

**-కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..**

శేరిలింగంపల్లి, అక్టోబర్ 15 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట్ డివిజన్ లోని మార్తాండనగర్ లో మాజీ కార్పొరేటర్ రవీందర్ ముదిరాజ్, శ్రీనివాస్ చౌదరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అరికపూడి గాంధీ జన్మదిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఏర్పాటుచేసిన బర్త్ డే కేక్ ను కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. అనంతరం పారిశుధ్య కార్మిక మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గాంధీ ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రజలకు సేవలు చేస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మరియు కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్, చాంద్ పాషా, శ్రీనివాస్ చౌదరి, రజినీకాంత్, కట్ల శ్రీనివాస్, బాలు, వీరి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు స్థానిక నాయకులు ఖాదర్, శారద, లక్ష్మి, మధు, సంపత్, సుశీల, గౌతమ్ యాదవ్, సాయి, భరత్ పటేల్, సాయి కుమార్, చారి, సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పారిశుధ్య కార్మికులు తదితరులు కాలనీ వాసులు పాల్గొన్నారు.





# ట్రాఫిక్ మూమెంట్‌కి అంతరాయం కలగకుండా ఏర్పాటు చేసుకోవాలి...

శేరిలింగంపల్లి, అక్టోబర్ 15 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) :

**- దీపావళి సందర్భంగా క్రాకర్స్ షాప్స్ వ్యాపారస్థులకి ముఖ్య గమనిక మరియుతప్పక పాటించాలి**

**సూచనలు:**

**1. క్రాకర్స్ షాప్స్ ని రోడ్డు పైన మరియు ఫుట్‌పాత్ ల పైన పెట్టకూడదు.**

**2. ట్రాఫిక్ మూమెంట్ కి అంతరాయం కలగకుండా ఏర్పాటు చేసుకోవాలి.**

**3. ముందస్తుగా ఎటు వంటి పర్మిషన్ లేకుండా ఏర్పాటు చేసిన షాప్స్ తొలగించబడతాయి.**

**4. పాదాచారులకు మూమెంట్ కి అంతరాయం కలిగిస్తూ షాప్స్ ఏర్పాటు చేయకూడదు.**

**5. ట్రాఫిక్ మూమెంట్ కి అంతరాయం కలిగిన యెడల అట్టి క్రాకర్స్ షాప్స్ కి పోలీస్ పర్మిషన్ ఇవ్వబడదు.**

**6. అంతరాయం కలిగించే అట్టి షాప్స్ ని ఎటు వంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా తొలగించబడతాయి.**







Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి





**-రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 15 (నిజం చెపుతాం)వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాల వారిగా కలెక్టర్లు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు తక్షణమే చర్యలు చేపట్టాలని అన్నారు. అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరిపడినన్ని గన్ని సంచులు, తూకపు, తేమ యంత్రాలు, టార్పలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు, త్రాగునీరు, తదితర సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. వరి ధాన్యం తరలింపునకు సరిపడినన్ని లారీలను సమకూర్చుకోవాలని వివరించారు. సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించి, ముగించాలని చెప్పారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, సకాలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు వరి సేకరణ పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. వాతావరణ పరిస్థితులు మారే అవకాశం ఉన్నందున రైతులకు నష్టం వాటిల్లకుండా నిర్ణిత గడువులోగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టర్లు స్వయంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తూ, కొనుగోలు ప్రక్రియ సరిగ్గా జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. అలాగే మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.. ధాన్యం కొనుగోలు ఏజెన్సీలు సరిపడినంత మంది సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. లారీలు, కూలీల కొరత తలెత్తకుండా చూడాలన్నారు. రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడంలో ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, పౌర సరఫరాల అధికారి రాజేందర్, పౌర సరఫరాల జిల్లా మేనేజరు సుధాకర్, డిఆర్డివో విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అధిక దిగుబడినిచ్చే పత్తి వంగడం నూజివీడు కంపెనీ వారీ ఆద్య




నేరడిగొండ అక్టోబర్ 15 (నిజం చెపుతాం ప్రతినిధి ) అధిక వర్షాలలో కూడా రైతులకి అధిగా దిగుబడినిచ్చే మేలైన పత్తి వంగడం నూజివీడు సీడ్స్ వారి ఆధ్య పత్తి వంగడం అని సీనియర్ టి ఎస్ ఎల్ జై కుమార్, అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తేజాపూర్ గ్రామం లోని రైతు రంజిత్ రెడ్డి (నూజివీడు సుబిజ్ కిసాన్) వ్యవసాయ క్షేత్రంలో నూజివీడు సీడ్స్ కంపెనీ ప్రతినిధులు ఆద్య 1134 అనే రకం పత్తి పంట పై రైతులతో కలిసి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. కంపెనీ ప్రతినిధులు రైతుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుండి వచ్చిన రైతులు ఆధ్య 1134 రకం పత్తి పంటను వీక్షించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం కంపెనీ సీనియర్ రీజినల్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.... నూజివీడు కంపెనీ ఆధ్య పత్తి వంగడం అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుంటుంది. తక్కువ పంట ఉండడంతో గులాబి రంగు పురుగు ఉధృతి నుండి తప్పించుకుని, తొందరగా పత్తి కోతకు వచ్చి రెండో పంటకు అనుకూలంగా ఉంటుందన్నారు. అదేవిధంగా అధిక దిగుబడిని కూడా ఇస్తుంది అని తెలిపారు. వేసంగి పంటలో అధిక దిగుబడి నిచ్చే నూజివీడు సీడ్స్ వారి సింధు, పుష్కల్ వరి విత్తనాలు కూడా మార్కెట్లో అందుబాటులో ఉన్నాయని రైతులకు వివరించారు. నూజివీడు సీడ్స్ కంపెనీ రైతులకు లాభం చేకూర్చే విధంగా కొత్త వంగడాలను తయారు చేయడంలో ముందుంటుందని తెలిపారు. ఈ క్షేత్ర ప్రదర్శనకు సుమారుగా ఐదు గ్రామాల రైతులు, డిస్ట్రిబ్యూటర్లు డీలర్లు నాయుడు శంకర్, నూజివీడు సీడ్స్ సిబ్బంది టి ఎస్ ఎల్ జై కుమార్, ఎంఓ మహేందర్, ఎండిఓ వివేక్, మాజీ సర్పంచ్ ప్రఫుల్ రెడ్డి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# దండారి ఉత్సవాలకు నిధులు మంజూరు చేయాలి

**- రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు పంద్రం శంకర్**





బోథ్ అక్టోబర్ 15,(నిజం చెపుతాం):ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రం లో రాజ్ గోండ్ సేవా సమితి గొండ్వాన రాయి సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు పంద్రం శంకర్ మాట్లాడుతు 2025 సంవత్సరనికి దీపావళి పండుగను పురస్కరించుకొని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని ప్రతి గోండ్ గుడాలలో గుస్సాడి దండారి ఉత్సవాలు వారం రోజుల పాటు నిర్వహించడం జరుగుతుంది. కావున రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడ దీపావళి పండుగకు ముందే దండారి చెక్కుల పంపిణి జరిగే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు పంద్రం శంకర్ కోరారు. ఈ కార్యక్రమం లో రాజ్ గోండ్ సేవా సమితి బోథ్ డివిజన్ అధ్యక్షులు దుర్వ విశ్వశ్వర్ రావు మండల అధ్యక్షులు కనక అమృత్ రావు, రాయి సెంటర్ పట్నాపూర్ సర్మేడి ఆడేం భీంరావ్ బాబేర సర్మేడి మాడవి గంగారాం తోడసాం నీలాకాంత్ పటేల్ తొడసం గోపాల్ ఉపాధ్యక్షులు మండడి మోహన్ గోడం రమేష్ బంక గంగయ్య మాడవి కృష్ణ మాజీ ఉప సర్పంచ్ ఉయిక భీంరావ్ నాయకపోడ్ సంఘం నాయకులు తదితరులున్నారు.

# చర్ల సిహెచ్‌సిలో మొదటి సిజేరియన్ ఆపరేషన్లు..

**-హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు.**
**- అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్.. హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు..**





చర్ల అక్టోబర్ 15 (నిజంచెపుతాం) భద్రాచలం నియోజకవర్గం భద్రాచలం నియోజకవర్గంమారుమూల ప్రాంతాల్లో సైతం వైద్య సదుపాయాలు బలోపేతం అవుతున్న దృశ్య దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్ ప్రత్యేక దృష్టి డీసీ హెచ్ ఎస్ రవి బాబు చొరవ కలగలిపి జిల్లాలోని వైద్య విధాన పరిషత్తు ఆసుపత్రులలో ఆశించిన స్థాయిలో సేవలు అందుతున్నాయి .జిల్లాలోని మారుమూల ప్రాంతమైన చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన ఘట్టం ఆవిష్కృతమైంది. గత కొన్నాళ్ళుగా ప్రాథమిక వైద్యానికే పరిమితమైనా వైద్య సదుపాయాలు నేడు స్పెషాలిటీ వైద్య సేవలను సైతం అందుబాటులోకి వచ్చింది.ఎం ఎల్ ఏ చొరవతో ప్రత్యేక దృష్టి పెట్టిన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అదనపు ప్రోత్సాహాలు ప్రకటించి గర్భిణి స్త్రీల ఆరోగ్య రీత్యా ఒక ప్రసూతి వైద్యురాలు,ఒక పిల్లల వైద్య నిపుణుడు,ఒక మత్తు వైద్యుడు ని నియమించారు.ఈ నియామకంలో డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు ప్రత్యేక చొరవ చూపి వైద్యులను పది రోజుల క్రితం నియమించారు.ఈ క్రమం లో నేడు చర్ల సి హెచ్ సి లో మొదటి సీజేరియన్ ఆపరేషన్ జరిగింది. చర్ల మండలం కొత్తూరు గ్రామం కి చెందిన తన్నీరు రాజేశ్వరి మొదటి కాన్పు కోసం రాగా సుఖప్రసవం కోసం ప్రయత్నం చేసి కాన్పు చేయలేని పరిస్థితిలో తల్లి బిడ్డ క్షేమం కోసం ఎమర్జెన్సీ ఆపరేషన్ చేసి పండంటి రెండు కేజీల మగ బిడ్డకి ఊపిరిపోశారు. గతం లో ప్రసూతి సేవల కోసం అరవై కిలోమీటర్ల దూరంలో భద్రాచలం వెళ్లే పరిస్థితులు ఉండేవి. కానీ ఏజెన్సీ లో ని చర్ల లో సైతం ప్రసూతి సేవలను అందుబాటులో తెచ్చిన ఎం ఎల్ ఏ తెల్లం వేంకట రావు ,కలెక్టర్ జితేష్ పాటిల్,డి సి హెచ్ ఎస్ రవి బాబు లకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సాయి వర్ధన్ కృతజ్ఞతలు తెలిపారు.ఆసుపత్రిలో లో అందుతున్న స్పెషాలిటీ సేవల పట్ల చర్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆపరేషన్ లో ప్రసూతి వైద్యురాలు శ్రావణి,పిల్లల వైద్యులు రవి కుమార్ ,మత్తు వైద్యుడు శివ రామ కృష్ణ , నర్సింగ్ ఆఫీసర్ ఝాన్సీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గం వినోద్ కుమార్‌కు జాతీయ స్థాయి యోగ రిఫరీ అవార్డు




జన్నారం,అక్టోబర్ 15,(నిజం చెపుతాం న్యూస్) శ్రీ గణపతి సచ్చితానంద ఆశ్రమం మైసూర్ వేదికగా అక్టోబర్ 9నుండి12 వరకు కర్ణాటక స్టేట్ అమెచ్యూర్ యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగినటువంటి 50వ గోల్డెన్ జూబ్లీ సీనియర్ నేషనల్ యోగ స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ లో భాగంగా తెలంగాణ నుండి నేషనల్ యోగ రిఫరీగా అశేష సేవలు అందిస్తున్నందుకు గాను మంచిర్యాల్ జిల్లా జన్నారం మండలం మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన దుర్గం వినోద్ కుమార్ కు యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రెటరీ అభినవ్ జోషి,వైస్ ప్రెసిడెంట్ జాల మనోహర్ మరియు ఇందు అగర్వాల్ గారి చేతుల మీదుగా శాలువాతో ఘనంగా సత్కరించి మెమెంటో ఇవ్వడం జరిగింది. ఈ సత్కారానికి సహకరించిన జాల మనోహర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు కి ఎంపికైన దుర్గం వినోద్ కుమార్ ను మండల,గ్రామ వాసులు అభినందనలు తెలిపారు.

# సిపిఆర్ పై ప్రతి విద్యార్థిలో అవగాహన ఉండాలి



నేరడిగొండ అక్టోబర్ 15, (నిజం చెపుతాంప్రతినిధి): నేరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ సద్దాం ఆదేశాల మేరకు నేరడిగొండ మండల కేంద్రంలో కుమారి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ప్రాంతంలో బుధవారం సిపిఆర్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 13నుండి అక్టోబర్, 17వరకు సిపిఆర్ పై అవగాహన సదస్సులు జరుగునున్నాయని తెలిపారు. సిపిఆర్ పై ప్రతి ఒక్క విద్యార్థికి అవగాహన ఉండాలని తెలియజేయడం జరిగింది. అలాగే. కార్డియో ఫుల్ మొనరి సర్వీసెస్ స్టేషన్, రెస్క్యూ బ్రీతింగ్ (సిపిఆర్)ను ఏ విధంగా చేయాలో చేసి చూపించారు. గడిచిన కొన్ని సంవత్సరాల నుంచి చాలామంది గుండె జబ్బులు బారిన పడుతున్నారు. అలాగే ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగిన వారికి సిపిఆర్ చాలా కీలకంగా ఉంటుంది సిపిఆర్ చేసినట్లయితే అలాంటి వారు తొందరగా కోలుకునే అవకాశం ఉంటుందని నేరడిగొండ హెల్త్ అసిస్టెంట్ సాయన్న వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి, వైష్ణవి, ఆశ కార్యకర్త భూతి పుష్పలత, తదితరులు పాల్గొన్నారు..


# పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ శాసనసభ్యులు






అక్టోబర్ 15 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నారాయణరావు పటేల్ యువ నేత ధర్మన్ నారాయణ్ పుట్టినరోజు ముధోల్ కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలుధర్మన్ నారాయణ్ పుట్టినరోజు సందర్భంగా ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే భోస్లె నారాయణ్ రావు పాటిల్ శుభాకాంక్షలు తెలిపారు.నిత్యం ప్రజాసేవలో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న ధర్మన్ నారాయణ్కు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిల్డర్ ధాత్తు సింగ్, విఠల్, శేఖర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో 39 సార్లు రక్తదానం శ్రీనివాస్ రెడ్డి




అక్టోబర్ 15 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చేపుతాం) అమ్మ కోసం రక్తదానం శ్రీనివాస్ రెడ్డి గొప్ప మనసు నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గుండంపల్లికి చెందిన భోజవ్వకు 'బి పాజిటివ్' రక్తం అవసరం కాగా, ఆమె కుమారుడు శ్రీనివాస్ రెడ్డి స్వయంగా రక్తదానం చేశాడు.రక్తదాతగా శ్రీనివాస్ రెడ్డికి ఇది 39వ సారి కావడం విశేషం.రక్తదానం చేయండి, ప్రాణదాతలు గా కండి. నేత్రదానం చేయండి, చూపులేనివారికి చూపునివ్వండి. (సర్పంచ్ విజయ్ ఆనంద్ కుమార్, సత్తనపల్లి / నిర్మల్) అని విజ్ఞప్తి చేశాను

# గ్రూప్ 1 సాధించినటువంటి నాగార్జున రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన హరీష్ గౌడ్



హుజూర్ నగర్ అక్టోబర్ 15 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ మండల తహసీల్దార్ గా ఉంటూ గ్రూప్ 1 ఉద్యోగం సాధించినటువంటినాగార్జున రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి వారిని శాలువాతో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపిన భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ఈ సందర్భంగా కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ నాగార్జున రెడ్డి గారు హుజూర్ నగర్లో పనిచేసినంతకాలం కూడా అందరికీ అన్ని రకాల వర్గాల వారికి అందుబాటులో ఉంటూ మండల అభివృద్ధిలో ఎక్కడా కూడా వెనకంజ వేయకుండా తనదైన ముద్రవేశారని కొనియాడారు. వారు భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలకు వెళ్లాలని కోరుకుంటున్నానని తెలిపారు.

# శివాలయ హుండీ లెక్కింపు

హుజూర్ నగర్ అక్టోబర్ 15 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పట్టణంలో వేంచేసియున్న శ్రీ పార్వతీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానములో గల హుండీలను బూరుగడ్డ దేవస్థాన కార్యనిర్వాణాధికారి ఎంపీ లక్ష్మణరావు గారి పర్యవేక్షణలో తెరిచి లెక్కించగా 6 నెలల 15 రోజులకు రూ. 60,710/- లు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాణాధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. అనంతరం సదరు దేవస్థానం యొక్క వ్యవసాయ భూముల కౌలు పెంచుటకు కౌలు రైతులతో సమావేశము ఏర్పాటు చేసి చర్చించగా ఎకరం ఒకటికి రూ. 5 వేల నుండి 8 వేల రూపాయలకు పెంచుటకు రైతులు అంగీకరించినారు. ఇట్టి కౌలు రేటు 2025-26 సంవత్సరము నుండి 2027- 28 వరకు అనగా మూడు సంవత్సరములకు వర్తించును. ఇట్టి కార్యక్రమములో ఓరుగంటి నాగేశ్వరరావు, కీతా మల్లికార్జునరావు, కంచర్ల అరవింద్ రెడ్డి, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, పొనుగుబాటి అశోక్, చిన్నం సురేష్ మరియు కౌలు రైతులతో బాటు ఆలయ అర్చకులు రెంటాల శ్రీనివాస శర్మ మొదలగు వారు పాల్గొన్నారు



# అక్రమ వసూళ్లలో రా'రాజు' చెన్నారం కార్యదర్శి!

**- ప్రతి పనికి లంచమే, లేకపోతే ఫైల్ కదలదు**
**- మల్టీపర్పస్ వర్కరే మధ్యవర్తిగా రేటు నిర్ణయం**
**- అమాయక ప్రజలే ఆసరాగా కొనసాగుతున్న దందా**

పాలేరు అక్టోబర్ 14 ( నిజం చెపుతాం న్యూస్ )ప్రజలకి ప్రభుత్వ పథకాలను చేరవేస్తూ పారదర్శకంగా విధులు నిర్వహించాల్సిన పంచాయితి కార్యదర్శి పైసలిస్తేనే పని చేస్తానంటున్నాడు. అమాయక ప్రజల నుండి అందినకాడికి అక్రమంగా డబ్బులు దండుకుంటూ లంచావతారం ఎత్తాడు. ఇతనెవరో కాదు సాక్షాత్తూ తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గం,నేలకొండపల్లిమండలంలోని గ్రామపంచాయితీ కార్యదర్శి. చెన్నారం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను పరిష్కరించాలంటే నిధులు లేవనే సాకుతో తప్పించుకునే కార్యదర్శి, ప్రభుత్వం నుండి నెల నెలా వచ్చే వేతనం సరిపోవడం లేదేమో వసూళ్ల పర్వం మొదలుపెట్టాడు..పలు రకాల సమస్యలు, పనుల నిమిత్తం పంచాయితి కార్యాల యానికి వచ్చిన బాధితులకు కావాల్సిన పని అయ్యే వరకూ చెప్పలు అరిగేలా తిరగాల్సిందే. త్వరితగతిన పని పూర్తి అవ్వా లంటే అమ్యామ్యాలు ఇవ్వక తప్పదు. అన్ని కాగితాలు పక్కాగా ఉన్నా సరే అడిగినంత సొమ్ము ముట్టచెప్పాల్సిందే, లేకపోతే ఫైల్ ముందుకు కదలదు.ప్రతి పనికి ఒక రేటు నిర్ణయం.ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు చేరాలనే కృత నిశ్చయంతో సిఎం రేవంత్ రెడ్డి పని చేస్తుంటే, పంచాయితీ కార్యదర్శి మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరి స్తున్నాడు. ప్రజలకి న్యాయ బద్ధంగా చేయాల్సిన పనికి సైతం పైసలు డిమాండ్ చేయటం పరిపాటిగా మారిందిఅంతటితోఆగకుండా,సదరు కార్యదర్శి ఒకడుగు ముందుకేసి ప్రతి పనికి ఒక రేటు నిర్ణయించాడు. సక్రమమైతే ఒకరేటు, అక్రమం అయితే మరో రేటు ఫిక్స్ చేసి బాధితుల నుండి లక్షల రూపాయలను వసూల్ చేస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బాధితులతో నేరుగా మాట్లాడకుండా, గ్రామంలో మూడో కంటికి అనుమానం రాకుండా ఓ పంచాయితి కార్మికుడిని (మల్టీ పర్పస్ వర్కర్) మధ్యవర్తిగా నియమించుకుని అక్రమ వసూళ్ల దందాకి తెరలే పాడు. విద్యుత్ మీటర్ పొందాలన్నా, ఇంటి నెంబర్ కేటాయిం చాలన్నా, పేరు మార్పు చేయాలన్నా, నూతన గృహ నిర్మాణ అనుమతులకి సార్ అడిగినంత సొమ్ము అప్పజెప్పాల్సిందేనని బాధితులు వాపోతున్నారు. కార్యదర్శి అక్రమ వసూళ్ల పర్వం పై గ్రౌండ్ రిపోర్ట్ మరో కథనంలో పాఠకుల ముందుకు వెలువడనుంది.

# కుల వివక్షతను నిర్మూలిద్దాం, దేశ సమగ్రతను కాపాడుదాం

**- మల్లారపు ఉపేందర్, (ఎన్ హెచ్ ఆర్ సి ) ముదిగొండ మండల అధ్యక్షులు**




పాలేరు, ముదిగొండ. అక్టోబర్ 15 ( నిజం చెపుతాం న్యూస్ ) ఈ సువిశాల భారత దేశంలో లౌకిక దేశం అంటారు. కానీ రాజ్యాంగాన్ని రచించడానికి ఉపయోగపడ్డా అంబేద్కర్ నుండి నేటి లా అండ్ ఆర్డర్ ని కాపాడగలిగే ఐపీఎస్ అధికారి వరకు కుల వివక్షతను ఎదుర్కోవడం వల్ల మధ్యయుగకాలం నాటి పోకడలో ఇంకా బలంగా ఆధిపత్య వర్గాలలో ఉన్నాయని స్పష్టంగా కనబడుతుంది. నేటి యువతరం మత్తుకు బానిసలై నిర్వీర్యమైపోతే ఇలాంటి సంఘటనలు మరెన్నో చూడాల్సి వస్తుంది. ఎంత టెక్నాలజీ పెరిగినా పరువు హత్యలు మాత్రం ఆగటం లేదు. యువత మేల్కొండి, మీ శక్తిని తెలుసుకోండి,నవ భారతాన్ని నిర్మించుకోండి.ఎన్ హెచ్ ఆర్ సి తరపున ఐపీస్ అధికారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము.యూత్ లీడర్ మల్లారపు ఉపేందర్, (ఎన్ హెచ్ ఆర్ సి )ముదిగొండ మండల అధ్యక్షులు.

# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని (డీసీసీ) ఎంపికపై అభిప్రాయ సేకరణ కార్యక్రమం



పాలేరు, కూసుమంచి. అక్టోబర్ 15 ( నిజం చెపుతాం న్యూస్) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్లో నేలకొండపల్లి, కూసుమంచి మండలాల బ్లాక్ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అబ్జర్వర్ మహేంద్ర జినీ, పీసీసీ అబ్జర్వర్లు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షుడి (డీసీసీ) ఎంపిక పై సమావేశానికి హాజరైన కాంగ్రెస్ నాయకుల అభిప్రాయాలను సేకరించారు. అందరికీ ఆమోదయోగ్యమైన పార్టీ పట్ల క్రమశిక్షణ కలిగిన వారినే ఎంపిక చేయడం జరుగుతుంది అని పరిశీలకులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, నెల్లూరి భద్రయ్య, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, దండా పుల్లయ్య,నంబూరి రామారావు, గుదిమల్ల మధు, బొడ్డు బొందయ్య, గుండా బ్రహ్మం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన...




భద్రాచలం, అక్టోబర్ 15 (నిజం చెప్పుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలో రహదారి భద్రతను పెంపొందించే లక్ష్యంతో, స్థానిక ట్రాఫిక్ పోలీసులు మదర్ తెరిసా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నిబంధనలు, వాటి ప్రాముఖ్యతపై విద్యార్థులకు పోలీసులు పలు కీలక సూచనలు చేశారు.రోజురోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీ, తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో యువతలో, ముఖ్యంగా కళాశాల విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాలపై చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ట్రాఫిక్ ఎస్సై తిరుపతిరావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.ముఖ్యంగా, ద్విచక్ర వాహనాలు నడిపే విద్యార్థులు విధిగా హెల్మెట్ ధరించాలని, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ కు దూరంగా ఉండాలని హితవు పలికారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం అత్యంతప్రమాదకరమని, దీనివల్ల కలిగే తీవ్ర పరిణామాలను వివరించారు. అలాగే, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, సరైన డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని స్పష్టం చేశారు.నగరంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి, ప్రమాదాలను నివారించడానికి అమలు చేస్తున్న ట్రాఫిక్ ఆంక్షల గురించి విద్యార్థులకు వివరించారు. పాదచారులు రోడ్డు దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సిగ్నల్స్ ను అనుసరించడం యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై పోలీసుల సూచనలు తమకు ఎంతో ఉపయోగపడతాయని, భవిష్యత్తులో రహదారి భద్రతా నియమాలను తప్పక పాటిస్తామని విద్యార్థులు పేర్కొన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యువతలో మార్పు తీసుకురావచ్చని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న.ఎస్సై తిరుపతిరావు. ఎస్ హెచ్ ఐ . వెంకటేశ్వరరావు. ఏ ఎస్సై. శంకర్. పిసి. చిన్న వెంకయ్య.

## గాలికుంటు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన నిర్మల్ జిల్లా కలెక్టర్



అక్టోబర్ 15 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) గాలికుంటు వ్యాధి నిర్మూలన టీకాల కార్యక్రమం( వాల్ పోస్టర్) గోడప్రతులను ఆవిష్కరించిన కలెక్టర్ అభిలాష అభినవ్. జిల్లాలో పశువుల్లో వచ్చే గాలికుంటు వ్యాధి నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత టీకాల కార్యక్రమానికి సంబంధించిన గోడప్రతులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అక్టోబర్ 15వ తేదీ నుండి నెల రోజులపాటు జిల్లాలోని అన్ని మండలాల్లో గాలికుంటు వ్యాధి నిర్మూలన టీకాల కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. పశువులకు ఉచితంగా టీకాలు వేసి వ్యాధి వ్యాప్తిని అరికట్టడం ద్వారా పశువుల ఆరోగ్యాన్ని కాపాడడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ప్రత్యేక పశు వైద్య బృందాలు ఏర్పాటుచేసి ఇంటింటికీ తిరిగి పశువులకు టీకాలు అందించాలని, కార్యక్రమం ఎక్కడా లోటుపాట్లకు తావు లేకుండా సమన్వయంతో అమలు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతులు, పశు యజమానులు ఈ కార్యక్రమానికి చురుకుగా సహకరించాలని, టీకాలు వేయించుకోవడంలో నిర్లక్ష్యం వహించరాదని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా పశు వైద్యాధికారి రాజేశ్వర్, సహాయ పశువైద్యాధికారి బాలిక్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పశువ్యాధుల నివారణ

**- కార్యక్రమం ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం**



బోనకల్ అక్టోబర్ 15 నిజం చెపుతాం బోనకల్ మండలంలోని బోనకల్ గ్రామంలో ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం అక్టోబర్15 తేదీ నుండి నవంబర్ 14 వరకు ఉన్నతాధికారుల ఆదేశం మేరకు మా పశుసంవర్ధక శాఖ తరుపున పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు బోనకల్ గ్రామం లో ఆరు నెలల వయసు పైబడిన అన్ని పశువులకు ఆవులు 77, గేదలు 263, టీకాలు వేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల%శీ% డాక్టర్ వై అన్వేష్, గోవిందాపురం డాక్టర్ యు. శ్రీహరి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది నాగేంద్ర కుమార్, రవికిష్ణ, గోపాలరావు, చిన్నయ్య, శ్రీకాంత్, మరియు మండలంలోని గోపాల్ మిత్రులు, పశు మిత్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

# చోరి సొత్తును శాకచక్యంగా.. సేధించిన పోలీసులు..






చర్ల అక్టోబర్ 15 (నిజం చెపుతాం) మండలం లోని గొమ్ముగూడెం పంచాయతీ గాంధీ నగరం లో

అక్టోబర్ 8వ తారీఖున అర్ధరాత్రి ఒక ఇంట్లో జరిగిన చోరీని పోలీసులు చాకచక్యంగా ఛేదించారు.దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని పట్టుకొని అతడి నుండి రెండు పేటల మంగళతాడు ఒకటి, బ్రాస్లెట్ ఒకటి, ఐదు ఉంగరాలు, ఒక జత చేవి దిద్దులు, స్వాధీనం చేసుకున్నారు. మొత్తం స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు 7.60 లక్షల రూపాయలు ఉంటుందని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మీడియాకు వెల్లడించారు.చోరీ కేసు ని కేవలం ఐదు రోజుల్లోనే చెందించిన చర్ల సిఐ రాజు వర్మ, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ్ లను ఏ ఎస్ పి అభినందించారు.

# ఇసుక లారీల వల్ల ధ్వంసం అయిన రోడ్లు బాగు చేయకపోతే ప్రజా ఉద్యమం తప్పదు

**- మళ్లీ రోడ్డు ఎక్కుతున్న ఇసుక లారీలు**
**- చోద్యం చూస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు**



భద్రాచలం అక్టోబర్ 15( నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం నియోజకవర్గం లో వేలాది ఇసుక లారీల వల్ల ప్రజా రవాణాకు ఆటంకం కలుగుతుందని, అధికారులకు ప్రజాప్రతినిధులకు స్థానిక ఎమ్మెల్యేకు పట్టింపు లేనట్టుగా కనపడుతుందని.. ఎంపీలు ఎమ్మెల్యేలు కూడా ఏజెన్సీ ప్రాంతం పై చిన్నచూపు చూపుతున్నారని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రావులపల్లి రాంప్రసాద్, నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ అన్నారు.దాదాపు 3 నెలలుగా రోడ్లు విధ్వంసం అయిపోయి, రోడ్ల పక్కన ఉన్న పంట పొలాలు నాశనం అయి ప్రజలు రైతాంగం నానా ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని స్థితిలో ప్రభుత్వం లేదని ఇసుక లారీల విధ్వంసానికి గురైన రోడ్లను యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి బాగు చేయాలని డిమాండ్ చేశారు.ఈ ప్రాంత సహజ సంపద ద్వారా ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్న ఈ ప్రాంత ప్రజలును అభివృద్ధిని రోడ్లు విధ్వంసం అవుతున్న పట్టించుకునే దాఖలాలు లేవని ఈ ప్రాంతంలో సంపద దోచుకుంటూ ఈ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతుంటే జిల్లా మంత్రులు, అధికార యంత్రాంగం చోద్యం చూస్తూ ప్రజల్ని నయవంచనకు గురిచేస్తుందని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇసుక లారీల సమస్యపై రోడ్లు విధ్వంసమైన పట్టించుకోని ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీవ్రస్థాయిలో ఆందోళన నిర్వహిస్తామని రావులపల్లి,మానే తెలియజేశారుకోట్లాది రూపాయల ముడుపులు ఇసుక వ్యాపారం ద్వారా చేతులు మారుతున్నాయని ప్రజాప్రతిథులు ప్రజలను పట్టించుకోవడం మరిచిపోయి ముడుపుల కోసం ప్రజలు ఇబ్బంది పెడుతున్నారని అన్నారు.

# మాడ్గుల ఎంపీడీవోగా జి విజయలక్ష్మి



మాడ్గుల అక్టోబర్ 15 (నిజం చెపుతాం):మాడ్గుల మండల అభివృద్ధి అధికారి గత కొన్ని నెలలుగా లేకపోవడంతో ఎట్టకేలకు మోక్షం లభించింది. గత కొన్ని నెలలుగా ఇన్చార్జి ఎంపీడీవోగా విధులు నిర్వహించిన ఎంపీవో వేజన్న ఈ మేరకు వికారాబాద్ లో మండల అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహిస్తున్న జి విజయలక్ష్మి బదిలీపై మాడ్గుల మండల అభివృద్ధి అధికారిగా బుధవారం విధులలో చేరగా ఆమెకు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా మండల ఎంపీవో వేజన్న స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏ.ఇ కృష్ణయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఇ శ్రీనివాస్ రావు,ఏపీవో నర్సింగ్, మండల పరిషత్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాకుండా బీజేపీ అడ్డుపడటం తగదు

**- పార్లమెంటులో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తున్నట్లుగా వెంటనే చట్టాన్ని చేయాలి సిపిఐ డిమాండ్**

గరిడేపల్లి అక్టోబర్ 15 (నిజం చెపుతాం)రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే విధంగా జీవోను తీసుకొచ్చి షెడ్యూల్ను ప్రకటించినా, కేంద్రం లో అధికారం లో వున్న బీజేపీ ప్రభుత్వం ఆమోదించనందున స్థానిక సంస్థల ఎన్నికల ఆగిపోయినాయని, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తున్నట్లుగా చట్టం తీసుకొచ్చి బీసీలకు న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ హక్కుల సాధన సమితి మరియు సిపిఐ పార్టీలు ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం రోజు గరిడేపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసి అనంతరం తహసిల్దార్ బండ కవిత కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రము లో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కేవలం మతతత్వ రాజకీయాలను అనుసరిస్తూ, అగ్రవర్ణాలకే పెద్ద పీట వేస్తూ, బీసీలను విస్మరిస్తోందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినా, కేంద్ర ప్రభుత్వం వల్ల ఆగిపోయిందని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చట్టాన్ని చేసి బీసీలు కూడా ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశం కల్పించాలని ఆయన కోరారు. బీసీలను ఇంకెన్నాళ్లు వెనకబడ వెనకబడేస్తారని వారిని కూడా రాజకీయంగా ఎదిగే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ప్రధాని సైదులు, చిక్కుల్ల సైదులు, పోకల ఆంజనేయులు, అంబటి వెంకట్రెడ్డి, అంబటి గోవిందరెడ్డి, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, మంగళపల్లి ఎంకన్న తదితరులు పాల్గొన్నారు.



# పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం

హుజూర్నగర్ మండలం అక్టోబర్ 15 నిజం చెపుతాం న్యూస్ రూరల్

హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో ఈరోజు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ చైర్మన్ ఊరే రాధాకృష్ణారావు ప్రారంభోత్సవం చేయటం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మద్దతు ధర కొరకు రైతులు ధాన్యాన్ని ఐకెపి సెంటర్లకే వేసుకోవలెను బయట అమ్ముకుంటే రేటు తక్కువగాను పాలు మట్టి ఉందని ఏదో ఒక వంక చూపి తక్కువ రేటుకు మిల్లర్లు వేసుకుంటున్నారు దానివల్ల రైతులు చాలా వరకు నష్టపోతున్నారు కావున రైతులందరూ గమనించి ప్రభుత్వం ప్రకటించిన ఐకెపి సెంటర్లకు ధాన్యం అమ్ముకుంటే ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుంది కింటాకు ఏ గ్రేడ్ కు 2389 రూపాయలు సాధారణ రకానికి 2369 రూపాయలు ప్రభుత్వం ప్రకటించింది దీనితోపాటు కింటాకు 500 బోనస్ కూడా వస్తుందని వారన్నారు కావున రైతులు ఇది గమనించి ధాన్యాన్ని తాలు లేకుండా 17% శాతం ఉండేటట్టుగా మంచిగా ఆరబెట్టుకొని తీసుకుని రావలసిందిగా వారు కోరినారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చక్కర వీరారెడ్డి మాజీ ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి పి ఏ సి ఎస్ ఆడిటర్ అమరేందర్ డైరెక్టర్లు చిలికేశ్వరపు నాగరాజు చక్కర వీర మోహన్ రెడ్డి సారెడ్డి




సీతారామరెడ్డి నందిగాం వెంకటేశ్వర్లు బూసిపల్లి మల్లారెడ్డి మాసిరెడ్డి వెంకటరెడ్డి సీఈవో తుమ్మల వీరబాబు హరీష్ శంభిరెడ్డి ప్రజలు తదితరులు పాల్గొన్నారుబూరుగడ్డ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము నందు ఈరోజు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ముఖ డిసిసి డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు సీఈవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు మరియు శ్రీనివాసపురం ప్రాథమిక వ్యవసాయ సహకారం నందు దాన్ని కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ కట్ట గోపాలరావు ప్రారంభోత్సవం చేయడం జరిగినదిం

# నిర్మల్ పోలీసింగ్‌లో మహిళా మైలురాయి

**- బ్లూ కోర్టు, డయల్ 100 కి సత్వర ప్రతి స్పందన**






అక్టోబర్ 15 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)సైబర్ నేరాలపై పాఠశాలల్లో చైతన్య స్ఫూర్తి నింపిన నారిశక్తిఈ వారం కూడా మరింత ప్రభావవంతంగా కొనసాగిన నారిశక్తి కార్యక్రమంనిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ నాయకత్వంలో ప్రతీ వారం లాగే ఈ వారం కూడా "నారిశక్తి" కార్యక్రమం మరింత ప్రభావవంతంగా కొనసాగింది.నిర్మల్ పోలీస్ శాఖ చేపడుతున్న ప్రతి బుధవారం "నారిశక్తి"కార్యక్రమంలో భాగంగా, ఈ వారం కూడా మహిళా పోలీస్ సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ల పరిధుల్లో పెట్రోలింగ్ డ్యూటీ తో పాటు వచ్చిన డయల్ 100 కాల్స్‌కు తక్షణమే స్పందించి బాధితుల సమస్యలను పరిష్కరించారు.వీటితో పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టి, గ్రామాల్లో ఉన్న పాఠశాలలను సందర్శించి పిల్లలకు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు.మరియు ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలు, మద్యం తాగి వాహనాలు నడపడం , హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం వల్ల సంభవించే ప్రమాదాల గురించి వివరించారు. విలేజ్ పోలీసింగ్ లో భాగంగా మహిళా సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ పరిధి లోని ప్రతీ గ్రామాల్లో తిరుగుతూ కల్తీ కల్లు, గంజాయి వాడకం, అక్రమ రవాణా పై ప్రజలకు చైతన్యం కల్పించారు. అనంతరం నారిశక్తులు వాహన తనిఖీలు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.ఈ "నారి శక్తి" కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల మహిళా సిబ్బంది చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంత ప్రజలకు.. పోలీసుల అండ..





**-అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్..**

చర్ల అక్టోబర్ 15 (నిజం చెపుతాం)జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చర్ల మండలంలోని ఛత్తీస్ఘడ్ రాష్ట్ర సరిహద్దు గ్రామమైన ఎర్రంపాడు గ్రామాన్ని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్ భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ బుధవారం సందర్శించారు. సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ వివేక్ రంజన్, సీఐ రాజు వర్మ మావోయిస్ట్ ప్రభావిత గ్రామంలోని 250 కుటుంబాలను సందర్శించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న ఈ గ్రామ ప్రజలకు నెక్ స్టిల్ కంపెనీ వారి సహకారంతో నిత్యావసర అందించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సారథ్యంలో ఏజెన్సీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని,మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.ఇందులో భాగంగానే జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసించే అదీవాసీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వర్షాల అనంతరం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.డెంగీ,మలేరియా వంటి విషజ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అభివృద్ధి నిరోధకులైన నిషేదితం మావోయిస్టులకు ఎవ్వరూ సహకరించవద్దని కోరారు.ప్రత్యక్షంగానైనా,పరోక్షంగానైనా మావోయిస్టులకు సహకరిస్తే,అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొనబడతాయని అన్నారు.మారుమూల ఏజెన్సీ ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించడానికి ముందుకొచ్చిన నెక్స్ స్టల్ కంపెనీ యాజమాన్యానికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు

# పెంచికల్ దిన్న గ్రామంలో పశు వైద్య శిబిరం.

నేరేడుచర్ల, అక్టోబర్ 15/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలం పెంచికల్దిన్నే గ్రామంలో గాలికుంటు (%ఖీవీణ%) టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించాము.పశువైద్య సిబ్బంది బృందాలుగా ఏర్పడి ఆవులు, గేదెలు మరియు వాటి దూడలకు ఉచితంగా టీకాలు వేశారు.ఈ కార్యక్రమం లో
వైద్యాధికారి డా. కె. సత్యనారాయణ
డా. జె. నరేష్, పశువైద్య అధికారి, పెంచికల్దిన్నే
సిబ్బంది: ఎల్ఎస్ఏ – హుస్సైన్, దుర్గాభవాని
ఓఎస్ – ఇస్మాయిల్ విజయ్ కుమార్
గోపాలమిత్రులు: రామయ్య, సైదులు, భాస్కర్, భుజంగరావు, సాయి కృష్ణ, వంశీ కృష్ణ, స్వప్న



రైతు సోదరులు కూడా పాల్గొన్నారు.
మొత్తం చేసిన టీకాలు: ఆవులు %– 44
% గేదెలు %–% 138మొత్తం %–% 182 పశువులకు టీకాలు వేశారు.

# మాజీ రాష్ట్రపతిఅబ్దుల్ కలాం అవార్డు అందుకున్న ప్రవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు

నేరేడుచర్ల,అక్టోబర్ 15 /నిజం చెపుతాం న్యూస్: భారత మాజీ రాష్ట్రపతి దివంగత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94 జయంతి సందర్భంగా లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని రవీంద్రభారతిలో బుధవారం నిర్వహించిన ఒక కార్యక్రమంలోనేరేడుచర్ల పట్టణంలోని ప్రగతి ,అంజలి ,అభ్యాస స్కూల్ కరస్పాండెంట్లు కొప్పుల భాస్కర్ రెడ్డి అలక సైదిరెడ్డి శీలం సీతారాంరెడ్డి లు అబ్దుల్ కలాం అవార్డులను ఎన్ ఎస్ ఏ మెంబర్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ సతీష్ రెడ్డి చేతుల మీదుగాఅందుకున్నారు ,అబ్దుల్ కలాం అవార్డులు అందుకున్న పాఠశాలల కరస్పాండెంట్లు కొప్పుల భాస్కర్ రెడ్డి అలక సైదిరెడ్డి శీలం సీతారాంరెడ్డి లను తల్లిదండ్రులు



విద్యార్థులు స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు వ్యాపారవేత్తలు పాఠశాలల సిబ్బంది తదితరులు అభినందించారు

# అందరి ఆమోదం పొందిన వ్యక్తికే డీసీసీ అధ్యక్షుడి పదవి..!

**- ఏఐసీసీ పరిశీలకులు కర్ణాటక ఎమ్మెల్యే అజయ్ సింగ్**
**- బోథ్ నియోజకవర్గానికి వచ్చిన ఏఐసీసీ, పీసీసీ పరిశీలకులను స్వాగతం పలికిన ఆడే గజేందర్‌లి**
**- కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉన్న వ్యక్తికి జిల్లా అధ్యక్షుడిగా అవకాశం ఇవ్వండి - ఆడే గజేందర్**
**- ఆదిలాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్**

ఇచ్చోడ అక్టోబర్ 15,(నిజం చెపుతాం): మండలంల కాంగ్రెస్ పార్టీలో కిందిస్థాయి కార్యకర్త నుంచి ప్రజా ప్రతినిధుల వరకు అందరి ఆమోదం పొందిన వ్యక్తికే డీసీసీ అధ్యక్షుడిగా పదవిని కేటాయిస్తామని ఏఐసీసీ పరిశీలకులు కర్ణాటక ఎమ్మెల్యే అజయ్ సింగ్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడి ఎన్నికల నియామక ప్రక్రియకు సంబంధించి బోథ్ నియోజకవర్గంలోని ఇచ్చోడ పట్టణంలోని ఎస్సార్ కన్వెన్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో బుధవారం నిర్వహించిన సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని, పలువురు ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అజయ్ సింగ్ మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తల అభిప్రాయాలను తీసుకొని, వచ్చిన పేర్లకు సంబంధించి వివిధ కోణాల్లో పరిశీలించి, పార్టీ అధిష్ఠానానికి కార్యకర్తల, నాయకుల అభిప్రాయాలను అందజేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అయి ఉండి, ఏ స్థాయిలో పనిచేసే వ్యక్తి అయినా డీసీసీ అధ్యక్ష పదవికి అర్హులేనన్నారు. తుది నిర్ణయము కార్యకర్తల అభిప్రాయం మేరకేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘటన్ శ్రీజన్ అభియాన్



సమన్వయకర్త గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాం భూపాల్, సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్, డిసిసిబి చైర్మన్ అడ్డి భోజ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారి, మాజీ ఎంపీ సోయం బాపురావు, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి,పీసీసీ జనరల్ సెక్రటరీ నరేష్, బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగా రెడ్డి, ఇచ్చోడ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యవతి కోటేశ్వర్, బోథ్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, ఇచ్చోడ ఆత్మ చైర్మన్ అశోక్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యుఐ, బీసీ,ఎస్సి, ఎస్టీ,మైనారిటీ, మహిళా,సేవాదళ్ మరియు వివిధ మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు పోరాటం

– సిపిఐ ఆధ్వర్యంలో మునుగోడు లో రాస్తారో

మునుగోడు అక్టోబర్ 15 (నిజం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించే జీవో నెంబర్ 9 ను 9త్ షెడ్యూల్లో చేర్చి ఆమోదించే వరకు సిపిఐ, బీసీ హక్కుల సాధన సమితి పోరాడుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురిజా రామచంద్రం అన్నారు బుధవారం మునుగోడు మండల కేంద్రంలో సిపిఐ, బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు .సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్న హామీ నిలబెట్టుకోగా అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు కోర్టుల ముసుగులో అడ్డుకోవడం విచారకరమన్నారు .గవర్నర్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని బిజెపి తెలంగాణ బీసీ సమాజానికి ద్రోహం చేస్తుందని ఆరోపించారు .60 శాతానికి పైగా ఉన్న బీసీలకు ప్రభుత్వం 42 శాతాన్ని రిజర్వేషన్ కల్పించ గా తట్టుకొని బీసీ ద్రోహులు అడ్డుకుంటున్నారని వాటిని తిప్పి కొట్టడంలో సిపిఐ కార్యకర్తలు ముందు ఉంటారని అన్నారు .ఈ నెల 18న తలపెట్టిన బీసీ బందు కార్యక్రమంలో సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొలుగూరి





నరసింహ, తీర్పురి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి చాపల శ్రీనివాస్, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు ఈదులకంటి కైలాసం, మండల కార్యవర్గ సభ్యులు మందుల పాండు, బండమీది యాదయ్య, మాధగోని సత్తమ్మ, ఉప్పునూతల రమేష్, దుబ్బ వెంకన్న, రేవెల్లి అంజయ్య, తీర్పారి కృష్ణయ్య, కట్కూరి లింగస్వామి, కట్ట దశరథ, తిరందా శ్రీనివాసులు, ఎండి జానీ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు...

# మానవ అక్రమ రవాణా పై విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన

**- సైబర్ క్రైమ్ ఎస్సై జి వెంకటస్వామి....**

మాడ్గుల, అక్టోబర్ 15(నిజం చెపుతాం): మండల పరిధిలోని కొల్కులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాచకొండ పోలీసు కమీషనర్ ఆదేశానుసారం సైబర్ క్రైమ్ ఎస్సై జి వెంకటస్వామి,ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల,బాలికలకు ఎదురవుతున్న సమస్యలపై అవగాహన కల్పించారు.బాల కార్మికులు,బాల్య వివాహాలు, బలవంతపు వ్యభిచారం, బాలలనుఅమ్మడం,బాలికలను వేదించడం తదితర సమస్యలను112 నెంబర్ కు డయల్ చేసి తమకు తాము రక్షించుకునే విధంగా వివరించారు.భారతీయ న్యాయ సంహిత,భారతీయ న్యాయ సురక్ష,భారతీయ సాక్ష్య అధినియమ్ తదితర నూతన భారతీయ చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు శ్రీను,రాము నాయక్,పాఠశాల ఇన్ ఛార్జీ ప్రధానోపాధ్యాడుకే. లక్ష్మణ్,ఉపాధ్యాయులు వి శోభన్ బాబు,వి.చంద్రశేఖర్, ఎం ప్రభాకర్ రెడ్డి, ఎల్ నాగేష్, బి.జయప్రద,ఎన్.శ్రీనివాస్, శృతి తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్ లో చేరిక

భూదాన్ పోచంపల్లి,అక్టోబర్15:నిజం చెపుతాం (మహేష్):–భూదాన్ పోచంపల్లి, మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు అందెల మహేష్ యాదవ్, గ్రామ ఉపాధ్యక్షులు గ్యార మహేష్ బీఆర్ఎస్ పార్టీని వీడి బుధవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో వారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని



కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు భూషణ్ గౌడ్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# మద్యం పాలసీ విధివిధానాలపై స్పష్టమైన ప్రకటన చేయటం గొప్ప నిర్ణయం

**- డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ**



సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్15,(నిజం చెపుతాం):మద్యం పాలసీ విధివిధానాలపై స్పష్టమైన ప్రకటన చేయటం గొప్ప నిర్ణయం డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మద్యం అమ్మకాల వల్లప్రజల ఆరోగ్యమే కాదు వాళ్ల ఆస్తులు కూడా కరిగిపోతున్నాయి.మద్యం దుకాణాలు ఊరు ప్రక్కల ఉండటం సిండికేట్ గా వ్యాపారాలు చేస్తూ నకిలీ మందులను విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడడం జరుగుతున్న పరిణామం.దీనివల్ల వ్యవస్థలోఎన్నో రకాల సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి.మద్యానికి బానిసై,యువత పెడదారి పడుతున్నది.ఇవాళ పెద్ద వయసు వాళ్ళు కాకుండా.అతి చిన్న వయసు ఉన్నటువంటి యువత మాత్రమే వైన్స్ ల దగ్గర పడిగాపులు కాస్తూ మద్యానికి బానిసౌతున్నారనిరోజు యాక్సిడెంట్లు పెరుగుతున్నాయి అంటే మద్యం వల్లనే పెరుగుతున్నాయి.మొన్నటికి మొన్న దామర దగ్గర యాక్సిడెంట్ అయి ఒక కుటుంబం పూర్తిగా రోడ్డున పడ్డది.ఇలా నిత్యం రోడ్లపై మద్యం బారిన ఎన్నో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి దానికి కారణం మద్యమే కదా.మునుగోడు నియోజకవర్గం వ్యాప్తంగా స్థానిక శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి,తీసుకున్న నిర్ణయము సాహసోపేతమైనదని యువత పేద బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు బాసటగా నిలుస్తున్నదని పచ్చని సంసారాలలో చిచ్చు రేపుతున్న మద్యంపై సమర శంఖం పూరించటం సరి అయిందేనని పరిమితులు విధించడం గొప్ప నిర్ణయం అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు యువజన సంఘాలు స్వాగతించాలని విమర్శలు,మద్యం మహమ్మారిని తరిమికొట్టాలని ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు మందుగులబాలకృష్ణ మాట్లాడుతూ చెప్పారు.

# నిషేధిత జాబితాలో ఉన్న తమ భూములను తొలగించాలి

**- జిల్లా కలెక్టర్ హనుమంతరావు కు వినతిపత్రం**



చౌటుప్పల్,అక్టోబర్ 15(నిజం చెపుతాం):నిషేధిత జాబితా తమ భూములను నుంచి తొలగించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ ఆధ్వర్యంలో అల్లాపురం రైతులు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ పరిధిలోని సర్వేనెంబర్ 106లో అల్లాపురం రైతులకు పట్టా భూములున్నాయని, 2018లో రైతులకు పాస్ బుక్కులు ఇచ్చారని పేర్కొన్నారు.పట్టాదారు పాస్ బుక్కులు వచ్చి దాదాపు 8సంవత్సరాలు అవుతున్నా,అవసరమైన రైతులు తమ భూములను అమ్ముకోవడానికి వీలు లేకుండా నిషేధిత జాబితాలో చేర్చారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేనెంబర్ 106ను పూర్తిస్థాయిలో సర్వే చేసి నిషేధిత జాబితా నుంచి తమ భూములను తొలగించాలని,కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్,అల్లాపురం తాజా మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ నాయకుడు అర్థ వెంకట్ రెడ్డిల ఆధ్వర్యంలో అల్లాపురం గ్రామ రైతులు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కలెక్టర్ హనుమంతరావును కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా ఏడి,ఆర్డీవోలకు వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు స్పందిస్తూ.. రాచకొండ పరిధిలోని సర్వేనెంబర్ 106ను సర్వే నెంబర్ ను పూర్తిస్థాయిలో సర్వే చేయించి,రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.వినతి పత్రం అందజేసిన వాళ్లలో అల్లాపురం గ్రామ రైతులు వరకాంతం రవీందర్ రెడ్డి, ముత్యాల కృష్ణారెడ్డి,సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి,సింగిరెడ్డి జంగారెడ్డి,సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల ప్రతాపరెడ్డి,భూతం లింగస్వామి,భూతం యాదయ్య,బొడ్డు జంగయ్య తదితరులున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలవ్వాలి

**- కల్లూరి మల్లేశం**



ఆలేరు అక్టోబర్ 15 (నిజం చెపుతాం)స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యేలా కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు.స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం బుధవారం నాడు నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కల్లూరి మల్లేశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల కోసం బిల్లును ఆమోదించి గవర్నర్‌కు పంపింది.కానీ గవర్నర్ ఆమోదం తెలపకుండా రాష్ట్రపతికి పంపడం,రాష్ట్రపతి వద్ద ఫైల్ పెండింగ్‌లో ఉండడం వలన రిజర్వేషన్లు నిలిచిపోయాయి.రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో ఆ బిల్లును చేర్చకుండా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటుంది అని అన్నారు.కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే రిజర్వేషన్ల అమలుకు ఆమోదం తెలపాలని,రాష్ట్ర ప్రభుత్వం కూడా అన్ని పార్టీలను కలుపుకొని కేంద్రంపై పోరాటం ప్రారంభించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు ఏ.ఎ.ఇక్బాల్,మండల కార్యదర్శి దూపటి వెంకటేష్,మండల కార్యదర్శివర్గ సభ్యులు సూదగాని సత్యరాజయ్య,జూకంటి పౌలు,నల్లమాస తులసయ్య,పిక్క గణేష్,మండల కమిటీ సభ్యులు సంఘీ రాజు,చౌడబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ నూతన కమిటీ ఎన్నిక





**-అధ్యక్షుడిగా బూడిద శ్రీహరి,గౌరవ అధ్యక్షుడిగా కళ్లెం సంపత్**

యాదగిరిగుట్ట,అక్టోబర్15(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ అధ్యక్షుడిగా బూడిద శ్రీహరి, ప్రధాన కార్యదర్శిగా ఇండ్ల మచ్చేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం యాదగిరిగుట్టలో ప్రింట్ మీడియా జర్నలిస్టులు సమావేశము ఏర్పాటు చేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షుడిగా కళ్లెం సంపత్,యూనియన్ ముఖ్య సమన్వయకర్తగా తండా జహంగీర్,గౌరవ సలహాదారులుగా రాఘవుల అశోక్ కుమార్,రాగి సహదేవ్, కైరంకొండ నవీన్ కుమార్,రాగి చంద్రశేఖర్,వర్కింగ్ ప్రెసిడెంట్ లు గా సిహెచ్ శేఖర్,ఆకుల గిరిబాబు,ఉపాధ్యక్షులుగా పుట్ట హనుమంత్, సోలాపూర్ వెంకటేష్ ,సెక్రటరీ జనరల్ గా ఏలూరి విక్రమ్, కోశాధికారులుగా ఆరుట్ల కిషోర్ కుమార్,దంగు నరేందర్, ప్రచార కార్యదర్శి మొగిలిపాక కనకరాజు, సంయుక్త కార్యదర్శులుగా కొల్ల సందీప్ రెడ్డి ,బి అమర్ నాథ్, కార్యవర్గ సభ్యులుగా సుక్కల సంజీవ,శిఖ సాయి కిషోర్, మీస వెంకటేశం,కర్రె గణేష్,ఓరుగంటి శివకుమార్ ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు బూడిద శ్రీహరి మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతామని,జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పాటుపడుతానన్నారు.

# కూరగాయల మార్కెట్‌కు వెళ్లే రోడ్డు చినుకు పడితే చిత్తడే



మునుగోడు అక్టోబర్ 15 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్ కు పోయే దారిలో వర్ష కాలం వస్తే రాకపోకలకు నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి స్థానిక ఎమ్మెల్యే కూడా ఇక్కడ సీసీ రోడ్డు వేయడం లేదు కానీ మునుగోడు మండల కేంద్రంలో ఉన్న రోడు సిసి రోడ్డు రెండు సార్లు వేసిన్నారు కానీ కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో సి.సి రోడ్డు ఐమాక్స్ లైట్లు లు మంజూరు చేస్తారు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కానీ ఇక్కడ ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇష్టం వచ్చినట్టు గా ఉన్న చోట రోడ్డు గానీ లైట్ వేస్తుకుంటున్నారు ఇకనైనా రోడ్డు లేని చోట రోడ్డు లైట్ లేని చోట లైట్ వేయగలరని అధికారులు ఏమాత్రం పెట్టు ఉంచుకోవడం లేదని తక్షణమే రోడ్డు ముంజూరు చేయాలని కోరారు...

# అక్టోబర్ 25న గాంధీ పార్కులో యాదవుల సదర్ సందడి

**- యాదవ సంఘం ఆధ్వర్యంలో కరపత్రం విడుదల**



చౌటుప్పల్,అక్టోబర్15 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మండల కేంద్రంలోని గాంధీ పార్క్ ఆవరణలో అక్టోబర్ 25న యాదవుల సదర్ సందడిని నిర్వహిస్తున్న సందర్భంగా బుధవారం చౌటుప్పల్ మున్సిపల్,మండల యాదవ కుల సంఘం నాయకులు కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 25వ తేదీన యాదవుల సదర్ సందడి కార్యక్రమం చౌటుప్పల్ షట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని,సదర్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# స్థానికఎన్నికల్లో గెలుపే లక్ష్యముగా పనిచెయ్యాలి

**- రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పని చేయాలి**

**- అసెంబ్లీ అభ్యర్థులకు టికెట్లకు సిఫారసు చేసే అధికారం డీసీసీల కు అప్పగింత**

**- మండల, గ్రామ పార్టీ నాయకులకు కీలక అధికారాలు అప్పగిస్తాం**

**క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమవుతోంది శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్**





డిండి అక్టోబర్ 15, నిజంచెపుతాం:నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో భాగంగా నేడు దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన సంఘటన్ సృజన్ అభియాన్ %-% తెలంగాణలి కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరీ మరియు ఏఐసీసీ పరిశీలకులు శ్రీ బిశ్వాత్ రాజా మహతి గారు, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ గారితో కలిసి పాల్గొన్న దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ 'సంఘటన్ సృజన్ అభియాన్' కార్యక్రమం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు వెళ్తున్నట్లు శాసన సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుల ఎన్నికపై పార్టీ నాయకులు మరియు కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకూబలోపేతమవుతోందని తెలిపారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో అసెంబ్లీ అభ్యర్థులకు టికెట్లకు సిఫారసు చేసే అధికారం డీసీసీలకే ఉంటుందని వెల్లడించారు.ఈ ప్రక్రియతో మండల, గ్రామ పార్టీ నాయకులకు కీలక అధికారాలు అప్పగిస్తారని వివరించారు.ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో ఈ కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైందని, పార్టీని గ్రామస్థాయి వరకు విస్తరించి ప్రతి కార్యకర్త చురుగ్గా పాల్గొనేలా అభియాన్ కార్యాచరతో ముందుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరీ మరియు ఏఐసీసీ పరిశీలకులు శ్రీ బిశ్వాత్ రాజా మహతి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ , నియోజక వర్గ ముఖ్య నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావ్, మండల యూత్ అధ్యక్షులు గడ్డమీది సాయి, మండల మైనారిటి అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, మహమ్మద్ సలీమ్, అబ్దుల్ కలీం, ఖయ్యూమ్, షైఖ్ ఉమర్, పొలం లక్ష్మణ్, నూకం వెంకటేష్, డి. జె మల్లేష్ వివిధ అనుబంధ సంఘాలనాయకులు,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఐకెపి సెంటర్ ఓపెనింగ్



అక్టోబర్ 15 తిప్పర్తి( నిజం చెపుతాం ) బుధవారం తిప్పర్తి మండలం ఆరెగూడెం గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో దొడ్డు రకం వడ్ల కాంటాలు ప్రారంభం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యనిర్వాహకుల సిద్ది కొండలు గండు వెంకన్న గండు కుటుంబరావు గండు పుల్లయ్య కొమరిశెట్టి సైదులు సారంగి సత్యనారాయణ చల్ల సత్యనారాయణ బోర వెంకన్న బోరా నరసయ్య సారంగం వెంకన్న మునుగోటి నాగయ్య బోర వీరస్వామి వెంకన్న కందికొండ సుందర్ గ్రామ శాఖ అధ్యక్షులు కొమిరిశెట్టి జగన్ తదితరులు పాల్గొన్నారు

# చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మంత్రి కోమటిరెడ్డి కి వినతిపత్రం అందజేత

ఆలేరు అక్టోబర్ 15 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మాజీ సర్పంచ్ చింతకింది మురళి నాయకత్వంలో బుధవారం నాడు చేనేత కార్మికుల సమస్యలపై రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి మరియు ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య లను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా చేనేత కార్మికులు తమ ప్రధాన డిమాండ్లుగా చేనేత రుణమాఫీ,అభయహస్తం సబ్సిడీ 24,000/- నూతన జియోట్యాగ్ నంబర్లు,అనుబంధ కార్మికులకు అవకాశం,వితంతువులకు చేనేత పథకాలు,నూలు వస్త్రాలపై 5% జీ.ఎస్.టి రద్దు,ఇక్కత్ డిజైన్లలో ప్రింటెడ్ చీరల నియంత్రణ,చేనేత ఉత్పత్తుల ప్రభుత్వ కొనుగోలు,నూలు ధరపై 40% సబ్సిడీ పునరుద్ధరణ మరియు చేనేత కార్మికులకు హౌస్‌కం వర్క్ షెడ్ మంజూరి వంటి అంశాలను ప్రస్తావించారు.వినతిపత్రం స్వీకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య లు ఈ అంశాలను రేపు జరగబోయే కేబినెట్ సమావేశంలో చర్చించి అమలు పరుస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బీజని బాస్కర్,దూడల రాజశేఖర్,చేనేత నాయకులు చింతకింది రామానుజం,రాచర్ల నర్సింహులు,చింతకింది సిద్దులు,భోగ పుండరికం,అంకం మల్లేశం,అందె రాములు,చిట్టిమిళ్ల కృష్ణమూర్తి,పుట్ట చంద్రశేఖర్,మంగళపల్లి శ్రీనివాస్,ఎలగందుల యాదగిరి,రేగోటి వెంకటేష్,పెంట బాబు,బేతి లక్ష్మీనారాయణ,భోగ విష్ణుమూర్తి,కుందారం కృష్ణ,ఎలగందుల రాజు,చెన్నూరు నాగయ్య,ఎలగందుల కుమార్,బిర్రు సోమయ్య,అంకం ఉపేందర్,రేగోటి వెంకటేష్,బేతి సత్యనారాయణ,చింతకింది గిరిప్రసాద్,కుడికాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# శంషాబాద్‌లో అబార్షన్ వికటించి యువతి మృతి

శంషాబాద్ మండలంలో అక్రమ గర్భస్రావం ఓ యువతి ప్రాణాలను బలిగొంది. ఓ హెూంగార్డు తన ప్రియురాలికి గర్భస్రావం చేయించేందుకు ప్రయత్నించగా, వైద్యం వికటించి ఆమె మృతిచెందిన విషాద ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళితే... శంషాబాద్ పోలీస్ క్లూస్ టీంలో హెూంగార్డుగా పనిచేస్తున్న మధుసూదన్, షాద్‌నగర్ పరిధిలోని రాయికల్ గ్రామానికి చెందిన యువతితో ప్రేమ వ్యవహారం నడిపాడు. ఈ క్రమంలో యువతి గర్భం దాల్చింది. విషయం బయటకు రాకుండా గర్భస్రావం చేయించాలని మధుసూదన్ నిర్ణయించుకున్నాడు. ఇందుకోసం పాలమాకుల గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యురాలు పద్మజను సంప్రదించాడు. ఆమె అబార్షన్ చేసేందుకు అంగీకరించింది.

# గుండెపోటుతో నిరుపేద చేనేత కార్మికుని మృతి



చౌటుప్పల్,అక్టోబర్15( నిజం చెపుతాం ):చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని బీసీ కాలనీలో మగ్గం నేస్తూ జీవనం గడుపుతున్న నిరుపేద చేనేత కార్మికుడు రేగోటి బిక్షపతి కుటుంబ ఆర్థిక భారం వలన తీవ్ర మనస్తాపం చెంది గుండెపోటుతో మంగళవారం మరణించారు.చనిపోయిన చేనేత కార్మికుని కుటుంబానికి వారి కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్యా కాలనీవాసులు చందాలు వేసుకుని సుమారు 25 వేల రూపాయలను జమ చేసి వారి కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు గుర్రం నరసింహ,సుంకి రవి,కర్నాటి జనార్ధన్, జెల్ల సురేష్,గుర్రంమోహన రంగ,గోశిక ప్రభాకర్,ధనుంజయ,దోర్నాల బిక్షపతి,మాకం శివాజీ, శ్రీరాములు,గోశిక పురుషోత్తం,నోముల రఘునాథ్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.అదేవిధంగా చనిపోయిన చేనేత కార్మికుని మరణం గురించి జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారులకు సమాచారం అందించారు. మృతుని భార్య పేరట చేనేత జియో ట్యాగ్ ఉన్నందున,ప్రభుత్వం నేతన్న బీమా పథకాన్ని ఆ కుటుంబానికి వర్తింప చేయాలని కోరారు. అంతేకాకుండా చేనేత మరియు జౌళి శాఖకు చెందిన ఏ విధమైన పథకాలు ఉన్న సంబంధిత మృతిని కుటుంబానికి అందజేయాలని వారు కోరారు.

# దివిస్ కంపెనీని కాపాడేందుకు పేద రైతుల పొట్టగొడతారా





## - సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి
## - ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

చౌటుప్పల్,అక్టోబర్15,(నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని దివిస్ లాబొరేటరీస్ పరిశ్రమను కాపాడేందుకు పేద రైతుల పొట్టగొడతారా అని సిపిఐ జాతీయ కార్యదర్శి,మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి అన్నారు.బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ ప్రకారం భూములు కోల్పోతున్న రైతుల భూములను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ట్రిపుల్ ఆర్ ను ఆశాస్త్రీయంగా ఓఆర్ఆర్ రోడ్డు నుంచి 40 నుంచి 60 కిలోమీటర్లు తీసుకొని చౌటుప్పల్ కు ఉత్తర,దక్షిణ ప్రాంతంలో 28 కిలోమీటర్లకు ఎందుకు కుదించారని ఆయన నిలదీశారు.ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ ను పాము వంకర లాగా తిప్పుతూ ఒకచోట 50 కిలోమీటర్లు, మరోచోట 60 కిలోమీటర్లు, చౌటుప్పల్ దగ్గరికి వచ్చేసరికి 28 కిలోమీటర్లు ఇన్ని రకాలుగా మార్చడం వెనుక ఉన్న అంతర్యం ఏమిటో బయట పెట్టాలన్నారు.ఓఆర్ఆర్ నుండి ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ సమాంతర దూరం నుంచి మార్చాలన్నారు.ప్రస్తుత అలైన్మెంటు దివిస్ ఫార్మా కంపెనీ కాపాడడం కోసమే మార్చినట్టు తెలుస్తుందన్నారు.ఇప్పటికే దివిస్ కంపెనీ వల్ల ఈ ప్రాంతం సర్వనాశనమైతున్నా ఈ ప్రభుత్వాలు గానీ ఇక్కడ ఉన్న రాజకీయ నాయకులు గాని పట్టించుకోవడం కాకపోవడం విడ్డూరమన్నారు.ఫార్మా కంపెనీల కోసం కాకుండా పేద రైతులను దృష్టిలో పెట్టుకొని శాస్త్రీయంగా అలైన్మెంట్ చేయాలని,సన్న చిన్న కారు రైతులను నాశనం చేసి,వారి శవాలపై రోడ్లు నిర్మిస్తామంటే చూస్తూ ఊరుకోమన్నారు.ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ... చౌటుప్పల్ మండలంలో ప్రస్తుత అలైన్మెంట్ మూలంగా విలువైన భూములను, ఇండ్లు,తమ ప్లాట్లకు కూడా భారీ నష్టం వాటిల్లుతుందని,ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ 60 కిలోమీటర్ల దూరానికి మార్చాలని,అక్కడ కూడా భూమి పోయే రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూమికి భూమి ఇవ్వాలని లేని ఎడల బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం 3,రెట్లు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు.అలాగే ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల సమస్యలపై శాసనమండలి సమావేశంలో చర్చిస్తామని,ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్తామని తెలియజేశారు.అలాకాకుం డా దివిస్ ఫార్మా కంపెనీ కొమ్ము కోస్తూ పేద రైతుల జీవితాలతో చెలగాటం ఆడాలని చూస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి,సహాయ కార్యదర్శి సత్యనారాయణ,భూ నిర్వాసితులు చింతల దామోదర్ రెడ్డి,పల్లె శేఖర్ రెడ్డి,కురిమిద్దె శ్రీనివాస్,బోడ సుదర్శన్,కళ్లెం కృష్ణ,ఇమ్రాన్,పెరబోయిన మహేందర్,పగిల్ల మోహన్ రెడ్డి,పిల్లి శంకర్,కొండూరి వెంకటేష్,ఉడుత రామలింగం,బద్దుల సుధాకర్,భూ నిర్వాసితులు సందగల మల్లేశం,జాల శ్రీశైలం,బోరం ప్రకాష్ రెడ్డి, గుండెబొయిన వేణు,మార్గం నరసింహ,సుర్కంటి శశికళ,భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి





## -ప్రాథమిక కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మోసెస్ రాజు

రాజపేట,అక్టోబర్15(నిజంచెపుతాం) కార్డియో పల్మనరీ రిససిటేషన్ (సీపీఆర్) పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని రాజపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మోసెస్ రాజు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లామండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం సీపీఆర్ శిక్షణ అధికారి డాక్టర్ విజయ్ సీపీఆర్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ్ మాట్లాడుతూ.. గుండెపోటు వచ్చిన వ్యక్తి కి తక్షణమే సీపీఆర్ చేస్తే నిండు జీవితాన్ని కాపాడిన వారమవుతామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రెవెన్యూశాఖ,పంచాయతీ రాజ్ శాఖ,విద్యాశాఖ,పోలీస్ శాఖ,అంగన్వాడీ,విద్యుత్ శాఖ, ఆరోగ్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాల్లో వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలి





## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 15 (నిజం చెపుతాం)రాబోయే పదో తరగతి బోర్డు పరీక్షల్లో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు వంద శాతం పాస్ అయ్యే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం జిల్లా కేంద్రంలోని హరిజనవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశమై పదో తరగతి చదువుతున్న విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టులను, అటెండెన్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు మంచి మార్కులు సాధించడం కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన గణిత పాఠ్యంశాల పుస్తకాన్ని ఆవిష్కరణ చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే పదో తరగతి బోర్డు పరీక్షల్లో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు వంద శాతం పాస్ అయ్యే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గణితంలో వెనకబడిన విద్యార్థులు మేరుగయ్యే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహించడం తో పాటుగా ముఖ్యమైన అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. వారం వారం నిర్వహించే పరీక్షల్లో విద్యార్థుల మెరుగుదల కనిపించాలని, బోధన ఇంకా మెరుగ్గా చేయాలని ఆదేశించారు. పదో తరగతి పూర్తయిన తర్వాత విద్యార్థులు డ్రాప్ ఔట్స్ లేకుండా చూడాలని ఆదేశించారు.కార్యక్రమం లో డి ఈ ఓ అబ్దుల్ ఘని, గంధం నాగరాజు, ప్రధానోపాధ్యాయులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్పీగా ఎంపికైన గోర్ల సుమశ్రీ నీ సన్మానించిన కలెక్టర్



## - ఉన్నత స్థాయికి ఎదిగిన విద్యార్థులకు అభినందన

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 15 (నిజం చెపుతాం)జిల్లా కేంద్రం లోని హరిజన వాడకు చెందిన పలువురు ఉన్నత స్థాయికి చేరిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. గ్రూప్ 1 పరీక్ష లో డిఎస్పీ గా ఎంపికైన గోర్ల సుమశ్రీ, ఎం బీ బీ ఎస్ లో సీట్ సాధించిన ఎం దివ్య, నీట్ లో ఉత్తమ ర్యాంక్ సాధించిన జీ ఉదీప్ లను కలెక్టర్ శాలువాతో సన్మానించారు. ఉన్నంతంగా ఎదిగిన వారిని స్ఫూర్తి గా తీసుకుని విద్యార్థులు బాగా చదివి ఉన్నత శికరాలను అధిరోహించాలని సూచించారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని విద్యార్థులు బాగా చదవాలని సూచించారు. గతేడాది ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు వంద శాతం పాస్ అయ్యారని అదేవిధంగా ఈ సారి కూడా ఫలితాలు ఉండాలని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను పాఠశాల తరపున శాలువా తో సన్మానించారు.కార్యక్రమం లో డి ఈ ఓ అబ్దుల్ ఘని, గంధం నాగరాజు, ప్రధానోపాధ్యాయులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలలు చట్టాల పై అవగాహన కలిగి ఉండాలి





## - డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి.కృష్ణయ్య

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 15 (నిజం చెపుతాం)విద్యార్థులు రాజ్యాంగ చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి అని డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి కృష్ణయ్య అన్నారు.జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి శ్రీమతి వి.రజని ఆదేశానుసారం బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలో బండారు నగర్ ప్రాథమిక పాఠశాలలో చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం ప్రకారం 6 నుండి 14 సం,, లోపు బాల బాలికలకు ఉచిత విద్య పై అవగాహన కల్పించారు, బాల్య వివాహాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు, అదే విధంగా బాలల కు ప్రభుత్వం కల్పించే సంక్షేమ, ఇతరత్ర చట్టాల ప్రయోజనాల గురించి తెలియజేశారు, ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్స్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీదేవి, రఘు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటయ్య,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇర్సులాపురం హాస్టల్ తనిఖీ చేసిన తహాశీల్దార్





బయ్యారం:అక్టోబర్.15. (నిజం చెపుతాం)మండలంలో హాస్టల్స్ మెనూ ప్రకారం అమలుపై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు బుధవారం ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాల హాస్టల్ ను మండల తహాశీల్దార్ నాగరాజు బుధవారం తనిఖీ చేశారు.హాస్టల్లో ఉన్న వంటగదిని,వంట సరుకుల,స్టోర్ రూమ్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వంట సరుకుల నాణ్యతను,విద్యార్థులు భోజనం చేసే హాలును పరిశీలించి వంట చేసే నిర్వాహకులకు తగు సూచనలు ఇచ్చారు.నాణ్యతలేని సరుకులను వంటకు ఉపయోగించొద్దని నూతన మెనూ ప్రకారమే భోజనం నిర్వహిస్తున్నారా లేదా అని విద్యార్థులను వంట చేసే నిర్వాహకులను ఆయన అడిగి తెలుసుకున్నారు.భోజన సమయంలో విద్యార్థులతో భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా హాస్టల్ గదులు చుట్టూ ఉన్న పరిసరాలను కూడా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభన్ బాబు, హాస్టల్ వార్డెన్ లాలయ్య,ఆర్ఐ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# పశువైద్యశాలలో ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు.



## -పశువైద్యాధికారి బానోత్ లక్ష్మి.

బయ్యారం:అక్టోబర్.15.(నిజం చెపుతాం)తెలంగాణ ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వ సహకారంతో పశు వైద్య శాఖ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం అక్టోబర్ 15 నుంచి నవంబర్ 14 వరకు నిర్వహించనున్నట్లు బయ్యారం మండలం గంధంపల్లి పశువైద్యశాల డాక్టర్ బాణోత్ లక్ష్మి తెలిపారు. పశువులకు గాలికుంటూ వ్యాధికి టీకా కార్యక్రమం నిర్వహించారు.172 గేదెలకి 23 ఆవులకి టీకాలు వేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ఒక అంటూ వ్యాధి ఇది పికారో వైరస్ వలన సోకుతుందనీ,మన రాష్ట్రంలో ఎక్కువగా ఓఎ, ఏఎస్ ఐఎ - 1 స్టెయన్స్ వలన సంభవిస్తుందని వ్యాధి సోకడం వల్ల మరణాల శాతం తక్కువ అయినప్పటికీ, పశువుల ఉత్పాదక శక్తి పునరుత్పత్తి సామర్థ్యం కుంటుపడుతుందని తెలిపారు. నోరు ,గిట్టల మధ్యన బొబ్బలు ఏర్పడతాయి.చొంగ కారుతుంది.పాలు దిగుబడి, గణనీయంగా తగ్గుతుంది.గిట్టలో పుండ్ల వలన ఎద్దులు వ్యవసాయ పని చేయలేవు.వ్యాధి సోకున ఆవులు, గేదెల పాలు తాగిన దూడలు మరణించే అవకాశం ఉంది.నివారణ పశువుల పాకలను శుభ్రంగా ఉంచుకోవాలి.నాలుగు నెలల వయసు దాటిన దూడల,పెద్ద పశువులను ఏడాదికి రెండుసార్లు ఆరు నెలలకు ఒకసారి వ్యాధి ,నిరోధక టీకాలు చేయించుకోవాలి.ఈ కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది బి.వినోద గోపాలమిత్ర ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో అబ్దుల్ కలాం 94వ జయంతి



గూడూరు ప్రతినిధి అక్టోబర్ 15 నిజం చెబుతాం గూడూరు:బేతంచెర్ల ప్రాథమిక పాఠశాల్లో ప్రధానోపాధ్యాయులు ముయ్యబోయిన వెంకన్న ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం 94వ జయంతిని ఘనంగా నిర్వహించుకున్నారు.వెంకన్న మాట్లాడుతూ 15 అక్టోబర్ 1931 సంవత్సరంలో తమిళనాడు రాష్ట్రం రామేశ్వరంలో జన్మించాడనీ ఆయన తండ్రి జైనులబద్దీన్ తల్లి ఆసియమ్మ అబ్దుల్ కలాం ఒక పేద కుటుంబంలో జన్మించడం వలన చిన్న వయసులోని పని చేయడం ప్రారంభించాడనీ 1997 సంవత్సరంలో గొప్ప భారతరత్న పురస్కారాలు పొందాడు. 40 విశ్వవిద్యాలయం నుండి ఏడు గౌరవ డాక్టర్ రేట్లు పొందాడు. భారత ప్రభుత్వం 1981 సంవత్సరంలో పద్మభూషణ్ 1997లో భారతదేశపు అత్యున్నత పౌర గౌరవ భారతరత్నను అందుకున్నాడు. 11వ రాష్ట్రపతి కలాంను మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పిలుస్తారు అని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రేగ సాంబయ్య అంగన్వాడి ఆయా కొట్టెం పూలమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ రాష్ట్ర కార్యదర్శిగా ఆకుల వెంకటేష్ ఎన్నిక..

జడ్చర్ల అక్టోబర్ 15 (నిజం చెపుతాం) తెలంగాణ మున్సిపల్ వర్కర్స్%ds% ఎంప్లాయిస్ యూనియన్( సీఐటీయూ )ఈ నెల 14, 15వ,,తేదీన జరిగిన రాష్ట్ర మహాసభలు రంగారెడ్డి జిల్లాలో తుర్కయంజల్ జరిగినవి , మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీలో జడ్చర్ల ఎలక్ట్రిషన్ ఆకుల వెంకటేష్ ( రాష్ట్ర కోటాలో ) కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షులు పాలడుగు భాస్కర్ కి మరియు ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ పాలడుగు సుధాకర్ కి ధన్యవాదాలు తెలిపినారు, ఈ సందర్భంగా ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ తీర్మానాల ప్రకారం కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం సిఫార్సు చేసిన 02.వ. పి ఆర్ సి కనీస వేతనం కార్మికులకు నిర్ణయించి26,000 ఇవ్వాలని, మరియు కేటగిరీల




వారిగా వేతనాలు ఇవ్వాలని, ప్రస్తుతానికి ఆంధ్రప్రదేశ్ లో ఇస్తున్నట్లుగా 24,500 వేతనం ఇవ్వాలని రాష్ట్ర కమిటీ తీర్మానాలు ప్రవేశపెట్టిందని తెలిపినారు. మరియు జడ్చర్ల నుండి రాష్ట్ర కమిటీ లోకి పట్టణ కమిటీ అధ్యక్షురాలు ఇందిరమ్మను మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ కే కృష్ణను కమిటీలోకి తీసుకున్నారు వారు కూడా రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపినారు

# రామగుండం ఎమ్మెల్యే తో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ పర్యటన





రామగుండం అక్టోబర్ 15, (నిజం న్యూస్) రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ తో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ %ds% మున్సిపల్ కమిషనర్ శ్రీమతి జె.అరుణశ్రీ రామగుండం నియోజకవర్గంలోని, పలు ప్రాంతాల్లో పర్యటించారు.పర్యటనలో భాగంగా.. రామగుండం మజీద్ టర్నింగ్,జెడ్పిహెచ్ఎస్ పాఠశాల పరిసరాలు మరియు రైల్వే స్టేషన్ ఎదురుగా జరుగుతున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలించారు.అనంతరం రామగుండం,గోదావరిఖని పట్టణంలో జరుగుతున్న సమ్మక్క సారక్క గద్దెల అభివృద్ధి పనులు త్వరగా.. పూర్తిచేయాలని అధికారులు కోరారు. అలాగే గోదావరి నది ఒడ్డున స్మశాన వాటిక పనులను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.రోడ్లు,డ్రైన్లు,మరియు ఇతర మౌలిక వసతుల అభివృద్ధిపై కూడా సమీక్ష నిర్వహించి అధికారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో..ఆర్ %ds% బి,ఎన్ టి పి సి, హెచ్ కె ఆర్,సింగరేణి మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ముఖ్య కార్యకర్తలు కూడా..ఈ పర్యటనలో పాల్గొన్నారు.

# ఘనంగా..ఏపీజే అబ్దుల్ కలాం జయంతి





### - యుపిఎస్ దుర్గయ్య పల్లె పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన,చిత్రలేఖన పోటీలు

రామగుండం అక్టోబర్ 15,(నిజం న్యూస్)ఎన్టిపిసి,అక్టోబర్ 15: భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 95 వ జయంతిని స్థానిక ఎన్టిపిసి సమతా గ్రంథాలయంలో.. సమతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సమతా ఫౌండేషన్,సమతా గ్రంథాలయ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్ లు అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ,మిస్సైల్ మాన్ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం గురించి వివరించారు. ఏపీజే అబ్దుల్ కలాం తమిళనాడులోని, రామేశ్వరం సమీపంలోని ఒక కుగ్రామంలో1931లో జన్మించి,ఈ దేశం గర్వంచే భారతరత్న వంటిఅత్యున్నత పురస్కారాలను ఏపీజే అబ్దుల్ కలాం అందుకున్నారని తెలిపారు.దేశానికి రాష్ట్రపతి వంటి ఉన్నతస్థాయి పదవిని అలంకరించి,ఆ పదవికే వన్నె తెచ్చారన్నారు.తనపదవీకాలం పూర్తయిన తరువాత కూడా విద్యార్థులకుస్ఫూర్తిదాయకంగా నిలవాలని తపించారని.చివరికి ఆయనవిద్యార్థులకు బోధనలు చేస్తూనే మరణించారంటే, ఆయన జీవితం ఎంత ఉన్నత మైనదో..అర్థం చేసుకోవచ్చు అని, తెలిపారు అటువంటి గొప్ప వ్యక్తి ఈ..దేశానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు..పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి పెన్నులు,క్రేయాన్సు అందజేశారు.సమతా గ్రంధాలయ సేవలు గుర్తించి,విద్యార్థుల్లో జ్ఞానం పెంపొందించమని రూ.1000 నగదును విరాళామందించిన ఆదిలాబాద్ జిల్లాకు చెందిన బంతేజి భరత్ గైక్వాడ్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో..యుపిఎస్ దుర్గయ్య పల్లె ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గూగుల్ రాకతో రెండు లక్షల ఉద్యోగాలు కల్పన

### - టీడీపీ నేతలు వెల్లడి

కాకినాడ, అక్టోబర్ 15 (నిజం ప్రతినిధి): ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్ వల్ల ప్రత్యక్షంగాను, పరోక్షంగాను కలిపి మొత్తం రెండు లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయని టీడీపీ నేతలు స్పష్టం చేశారు. ఈ గూగుల్ సంస్థను విశాఖకు తీసుకురావడానికి కూటమి ప్రభుత్వం ఏర్పడిన 13 నెలల నుండి సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి లోకేష్ ఎంతోగానో శ్రమించారని అది నేటికి సాకారము అవుతున్నట్లు చెప్పారు. బుధవారం కాకినాడ జిల్లా టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, ఎంపీ సానా సతీష్ బాబు, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మలతో కలిసి ఆ పార్టీ నేతలు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షా 35 కోట్లతో గూగుల్ సంస్థ విశాఖలో భారీ డేటా సెంటర్ ఏర్పాటు ద్వారా లక్ష మందికి పరోక్షంగాను మరో 80 వేల మందికి పరోక్షంగాను ఉపాధి లభిస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం జగన్ వ్యవహరించిన కక్షపూరిత పాలన వల్ల రాష్ట్రానికి ఎటువంటి పరిశ్రమలు రాకపోగా 10 లక్షల కోట్లు అప్పులు మిగిల్చారన్నారు. సీఎం చంద్రబాబు తనకున్న పరిచయాలతో రాష్ట్రంలో పెట్టుబడులు తీసుకువచ్చి సంక్షోభంలో కూడా సంక్షేమాన్ని




అందిస్తున్నారని చెప్పారు. మంత్రి లోకేష్ చొరవతో రాష్ట్రంలో ఇప్పటివరకు 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద ప్రాజెక్టు తీసుకురావడంలో విశేష కృషి చేసిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నాయకత్వానికి జ్యోతుల నవీన్ కుమార్, సానా సతీష్ బాబు, కర్రి పద్మశ్రీ, వర్మలు హర్షం వ్యక్తం చేశారు ఈ సమావేశంలో టీడీపీ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, నురుకుర్తి వెంకటేశ్వరరావు, సుంకర పావని, ఎండి జహీరుద్దీన్ జిలానీ, చప్పిడి వెంకటేశ్వరరావు, బోళ్ళ కృష్ణ మోహన్, కాకరాపల్లి చలపతి, మేకా లక్ష్మణ మూర్తి, ఆళ్ల బాలకృష్ణ, దేవు వెంకన్న, తలాటం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటన్‌లో దీపావళి జోష్.. వేలాదిగా తరలివచ్చిన ప్రజలు

దీపావళి పండుగ సందర్భంగా యునైటెడ్ కింగ్‌డమ్ రాజధాని లండన్ నగరం భారతీయ సాంస్కృతిక శోభతో వెలిగిపోయింది. నగరంలోని చారిత్రక ట్రాఫాల్గర్ స్క్వేర్‌లో అక్టోబర్ 12న నిర్వహించిన 'దివాలీ ఆన్ ది స్క్వేర్ 2025' వేడుకలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో వేలాది మంది పాల్గొని దీపావళి స్ఫూర్తిని చాటారు.

ఈ వేడుకలు 200 మంది కళాకారులు ప్రదర్శించిన అద్భుతమైన నృత్య ప్రదర్శనతో ప్రారంభమయ్యాయి. భారతీయ సంప్రదాయ దుస్తుల్లో వారు చేసిన శాస్త్రీయ, జానపద, బాలీవుడ్ నృత్యాలు అక్కడి ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. అనంతరం హిందూ, సిక్కు, జైన్ కమ్యూనిటీలకు చెందిన కళాకారులు తమ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. దీపావళి పండుగలోని భాగస్వామ్య విలువలను, గొప్ప సాంస్కృతిక సంప్రదాయాలను ఈ ప్రదర్శనలు ప్రతిబింబించాయి.

ఈ కార్యక్రమానికి హాజరైన సందర్శకుల కోసం ప్రత్యేకంగా చీర కట్టడం, తలపాగా చుట్టడం, యోగా, పిల్లల కోసం తోలుబొమ్మలాటలు వంటి ఎన్నో ఆసక్తికరమైన అంశాలను ఏర్పాటు చేశారు. 'ఎ గ్లింప్స్ ఆఫ్ గాడెసెస్' పేరుతో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రాంగణంలోని ఫుడ్ స్టాల్స్‌లో ఏర్పాటు చేసిన శాకాహార, వీగన్ వంటకాలను ప్రజలు ఆస్వాదించారు.

ఈ వేడుకల గురించి యూట్యూబర్ నయీమ్ కౌసర్ తన

# కల్తీ పదార్థాలని అరికట్టాలి- ఎంబి బాలకృష్ణ



జడ్చర్ల అక్టోబర్ 15 (నిజం చెపుతాం) గత ఇరవై,ముప్పై సంవత్సరా ల క్రితం, అంతకంటే ముందు కూడా గ్రామాల బైటా అడవుల లో పశువుల ఎముకలు జంతువుల కళేబరాలు ప్రోగు చేసి పెద్ద పెద్ద కళాయిలు పెట్టి బాగా వేడి చేసి వాటి ద్వారానూనెలు తీసి రసాయనాలతో శుద్ధి చేసి పెద్ద పెద్ద రెస్టారెంట్ లకు,హోటళ్ళకు వంటకాలకు ఉపయోగి స్తున్నట్లు అక్కడక్కడా ఆకస్మిక తనికీలలో బయట పడుతున్న విషయం మనం చూస్తున్నం, వింటున్నం, మేము కొంత మంది అడ్డుకున్నాం. పట్ట ణా లలో ప్రతి నిత్యం మటన్,చికన్ షాపుల్లో ఉదయం సా యంత్రం రెండు పూటలు వేస్టేజి అంత యు ఎందుకు తీసుకెళ్తున్నా రు, ఏమైనా ప్రజలకు తెలుసా, ఎవరైనా అడిగితే చేపలకు ఆ హారంగా వేయడానికి అని చె పుతారు, ఇది శుద్ధ అబద్ధం. నూనెలుగా తయారు చేసి డ బ్బాలలో నింపి ప్యాక్ చేసి, కం పినీల లేబుళ్లు వేసిమార్కెట్లల్లో అమ్ముతున్నా రు, ఆహారతనకీ సంస్థ విభా గంలో జిల్లాకు ము గ్గురు, నల్గు రు సిబ్బంది మాత్ర మే ఉన్నారు ఈ సిబ్బంది ఎక్క డా సరిపోరు, వాళ్ళపైన పర్యవే క్షణ సరిగా లేదు,సరియైన సి బ్బంది లేనందున వారు కూడా ఏమి చేయ లేని పరిస్థితి, కిలో పల్లి కరీదుక్వింటాలుకు 7 వేలు 8వేల రూ,, మద్యన వుంటుంది,3కిలోల పల్లికి 1ఒక్క కిలో మం చి నూనె వస్తుం ది, కిలో మంచి నూనె ఖరీదు రూ,,250 నుండి 300రూ,,మార్కెట్లో కిలో మంచి నూనె 150నుండి 180 రూ,, వరకు దొరుకుతుం ది, ఆలోచన పరులు బాగా ఆ లోచించండి. మనము వాడే నూనెలు ఎంత మంచివో. ఆహార పర్యవేక్షణ విభాగంలో సరియైన సిబ్బంది లేరు, జిల్లా కు వొకరో ఇద్దరో వుంటే ఏం చేయగలరు.రాష్ట్ర ప్రభుత్వం పాలనపై పట్టింపు శ్రద్ధ లేదు.పాలుఃపాడి పశువుల సంత తి తగ్గింది, వృత్పత్తి తగ్గింది, వినియోగం ఎక్కువై పోయింది, అందు గురించి క్రుత్రిమ పాలు,(కెమికల్స్ ద్వారా) తయారు చే సి మార్కెట్లో అమ్ము తున్నారు,అలాంటి పాలు ఎంత కాచినా మీగడ రాదు,వెన్న రాదు, ప్యా కెట్ పాలు, ప్యాకెట్ లలోవారం రోజుల దాకా నిల్వ ఉంటాయి, ఒరిజినల్ పాలైతే వెంటనే చెడి పోతవి.ఇలాంటి క్రుత్రిమ ప్యాకె ట్ పాలవల్ల ఆరోగ్యాలు దెబ్బ తిని రోగాల పాలై చచ్చే పరిస్థి తి ఏర్పడుతుంది. కావునా ప్ర భుత్వం గమనించి ఈవేస్టేజీ టెండర్లను రద్దుచేసి వీటిపై భద్ర తా పరమైన చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాలుకాపాడాలని. కెమికల్స్ ద్వారా తయారు చేసి అమ్మే పాలను నిరోధించిపిల్లల పెద్దల ఆరోగ్యాలు కాపాడాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాం.

# బాలికగా నాతోనే మార్పు - రండి ముందుకు

### - సిహెచ్ లక్ష్మి

కాకినాడ, అక్టోబర్ 15 (నిజం ప్రతినిధి):మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి హెచ్ లక్ష్మి ఆదేశాల మేరకు పిఠాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ దుర్గాదేవి ఆధ్వర్యంలో యూ కొత్తపల్లి మండలం వాకతిప్ప గ్రామం రావు రామాయమ్మ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఐ సి డి యస్ ప్రాజెక్ట్ పిఠాపురం మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంయుక్తంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం అంతర్జాతీయ బాలికా దినోత్సవంఅక్టోబర్ 11న నిర్వహించడం జరుగుతుంది.ప్రతీ సంవత్సరం ఒక అంశంపై అవగాహన కల్పించడం, ఈ సంవత్సరం "బాలికగా నాతోనే మార్పు - రండి ముందుకు " అనే అంశం పై అవగాహన కల్పించడం జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు, విద్య, పోషణ, చట్ట పరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్య వివాహం పై, వివక్షత పై అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, బాల్యవివాహాలు వల్ల జరిగే అనర్థాలను నివారించి, వారి హక్కులను తెలియ జేసేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించింది అన్నారు. అమెరికన్ పౌర హక్కుల కార్యకర్త ఎలానార్ రూజ్వేల్ట్ పుట్టిన రోజైన అక్టోబర్ 11 న అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఐక్య రాజ్యసమితి గుర్తించింది అని తెలియజేసారు. 2012 సంవత్సరం అక్టోబర్ 11 న తొలిసారిగా ఈ దినోత్సవంను జరపడం జరిగింది అన్నారు.మండలంలో పలు పాఠశాలలలో ఈరోజు బాలికలకు వ్యాసరచన పోటీలు మరియు ఆటపాటల పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి .దుర్గారాణి , ఐసిడియస్ సూపర్వైజర్ వి. సారమ్మ, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.వి.వి కృష్ణ మూర్తి, అంగన్వాడీ కార్యకర్తలు ఎం. రమణమ్మ, ఎస్.ధనలక్ష్మి, సి.హెచ్ సత్యవతి, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.



# ప్రపంచ విద్యార్థుల దినోత్సవం

### - ఆదర్శ మూర్తి అబ్దుల్ కలాం-ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల

కాకినాడ, అక్టోబర్ 15 (నిజం ప్రతినిధి): స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం మరియు కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఎ పి జెఅబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలను నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.పరిశోధకులు, ఎందరికో స్ఫూర్తి ప్రదాత, పట్టుదలకు, అకుంఠిత దీక్షకు, క్రమశిక్షణకు, నిజాయితీకి నిలువెత్తు రూపం అయిన డాక్టర్ ఎ పి జె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగాయి. ఈ సందర్భంగా భారతరత్న అబ్దుల్ కలాం చిత్రపటానికి డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు, డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ మహాత్ముల జన్మదిన వేడుకలు జరుపుకోవడం ప్రతి భారతీయుని బాధ్యత అని అన్నారు. డాక్టర్ ఎ పి జె అబ్దుల్ కలాం నిరుపేద కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టాలను ఎదుర్కొని, అకుంఠిత దీక్షతో చదువుకుని పరిశోధనలో ఖ్యాతి ఘడిస్తూ భారత కీర్తి కిరీటాన్ని దిగంతాలకు వ్యాప్తి గావించిన ఆదర్శ మూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత నాయకులుగా





చూసిన డాక్టర్ కలాం గారు, వారిలో స్ఫూర్తిని, జ్ఞానాన్ని నింపడానికి జీవితాంతం కృషి చేశారని, ఆయన తుది శ్వాస వరకు కూడా విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తుండగానే ప్రాణాలు విడిచారని, విద్య యొక్క ప్రాముఖ్యతను, సమాన అవకాశాల ఆవశ్యకతను నొక్కి చెప్పడానికి ఈ రోజును విద్యార్థి దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థులు మెచ్చిన విశ్వవిజేత డాక్టర్ అబ్దుల్ కలాం అనే అంశంపై జరిగిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ , ఐ డి ఏ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి టి తేజేశ్వరరావు మరియు వాలంటీర్లు రాహుల్, నాని పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ సోము వీర్రాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన సర్పంచ్ సతీష్ రావు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం) చల్లా శ్రీనివాస్..జిల్లా బ్యూరో.. అక్టోబర్ 15..,నిజం చెపుతాం న్యూస్...

రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు,శాసన మండలి సభ్యుడు సోము వీర్రాజు పుట్టినరోజు పురస్కరించుకొని బుధవారం రాజమండ్రిలో వీర్రాజును మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా రాజమండ్రి పట్టణంలో బిజెపి ఆఫీసులో వీర్రాజును ఆత్మీయంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు.అనంతరం ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఆత్మనిర్భర్ భారత్



సంకల్ప అభియాన్,జీఎస్టీ 2.0 సంస్కరణలు,పార్టీ కార్యకలాపాల గురించి ఆత్మనిర్భర్ భారత్ మండల కన్వీనర్ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావుతో చర్చించారు.

# మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు సమ్మెకు సిద్ధం కావాలి

**- మున్సిపల్ పాశుద్ధ్య కార్మికులకు ఇల్లు, ఇళ్ల స్థలాల కాలనీలు ఏర్పాటు చేయాలి**

కాకినాడ, అక్టోబర్,15 (నిజం ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ బంధ సంఘం కాకినాడ కమిటీ సమావేశం బుధవారం ఉదయం కాకినాడలో స్థానిక బాల భవన్ వద్ద యూనియన్ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాస్ అధ్యక్షతన నవంబర్ 3న జరిగే సమ్మెకు సన్నాహ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు నవంబర్ 3వ తేదీ లోపు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా దఫ దఫల ఆందోళనకు పిలుపునివ్వడం జరిగిందని, అందులో భాగంగానే ఈనెల 13వ తేదీన అడిషనల్ కమిషనర్ కి సమ్మె నోటీస్ అందించామని, రేపు ఉదయం గాంధీ విగ్రహాలకు సమస్యలతో కూడిన వినతి పత్రాలు అందజేస్తామని, 22వ తేదీన కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా చేపడతామని, 25వ తేదీన కార్పొరేషన్ కార్యాలయం నుండి బైక్ ర్యాలీ ప్రారంభిస్తామని, 27వ తేదీన ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా



నిర్వహిస్తామని, 29, 30 తేదీలలో సీఎండీ కార్యాలయం కు తరలి వెళ్తామని ఆయన అన్నారు. ఈ సమ్మె జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి తుపాకుల లక్ష్మీనారాయణ, బొబ్బిలి ఈశ్వరరావు, సింగంపల్లి రమణ, బంగారు రాజేష్, నిమ్మకాయల ఈశ్వరరావు, కృష్ణ, ఎల్లారావు, దుర్గ, బండి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# రెహమత్ నగర్ డివిజన్ పరిధిలో కారు పార్టీ ప్రచారం

సోమాజిగూడ, అక్టోబర్ 15(నిజం చెప్తాం): హైద్రాబాద్ లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం రెహమత్ నగర్ డివిజన్ పరిధిలోని హబీబ్ ఫాతిమా నగర్ లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా %దీ=ూ% పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్షద్, జహూర్ పాషా, అబ్దుల్ గని, రఫీక్, ఎండీ రావూఫ్, అజ్మ త్, మజీద్, అజార్, జహుర్, బషీర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# కుటుంబ కలహాల వల్ల తండ్రిని చంపిన కుమారుడు అరెస్ట్

**- నిర్మల్‌లో దారుణం మందలింపులు, ఫెయిల్ భారం తట్టుకోలేక కన్న తండ్రి హత్య జువెనైల్ నిందితుడిపై కఠిన చట్టం.**

అక్టోబర్ 15 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)తానూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్వీ గ్రామం శివారులో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. తండ్రిని హత్య చేసి మృతదేహాన్ని దాచిన ఒక మైనర్ బాలుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా పోలీస్ అధికారి జి. జానకి షర్మిల ఆదేశాలతో ఈ కేసు దర్యాప్తు వేగవంతమైంది. భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ నేతృత్వంలో పోలీసులు వేగంగా దర్యాప్తు చేసి జువెనైల్‌ను పట్టుకున్నారు.

**కేసు వివరాలు..**

కుటుంబ విషయాలలో తండ్రి వన్నెవడ్ లక్ష్మణ్ మందలించడం, చదువులో విఫలం కావడం వల్ల ఆ బాలుడు మనస్తాపానికి గురయ్యాడు. దీంతో ఆగస్టు 31, 2025 రాత్రి సమయంలో చేనులో తండ్రిపై గొడ్డలితో దాడి చేసి హత్య చేసినట్లు విచారణలో వెల్లడైంది.నిందితుడైన బాలుడు తన తండ్రిని చంపిందీ తానే అని పోలీసుల సమక్షంలో నేరాన్ని అంగీకరించాడు.తానూర్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ జి. మల్లేష్ ఆధ్వర్యంలో పంచనామా జరిగింది. మొగిలి గ్రామానికి చెందిన పంచలింగ్ సాయినాథ్, ముకొాలు దర్శన్ పంచులుగా హాజరయ్యారు.ప్రస్తుతం నిందితుడు మైనర్ కావడంతో, తానూర్ పోలీసులు జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) యాక్ట్ ప్రకారం చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

**పోలీస్ అధికారి మాటల్లో...**

ఈ ఘటన బాధాకరమైంది. కుటుంబ కలహాలు, చదువు ఒత్తిడి వంటివి తీవ్ర పరిణామాలకు దారితీస్తాయి. ప్రతి కుటుంబంలోనూ




తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి చెడులు నేర్పాలి. పిల్లల మానసిక స్థితిని గమనిస్తూ వారికి సరైన మార్గదర్శకత్వం ఇవ్వడం తల్లిదండ్రుల బాధ్యత.పిల్లలు మైనర్లు అయినప్పటికీ, చట్టం ముందు ప్రతి నేరం తీవ్రంగా పరిగణించబడుతుంది. జువెనైల్ జస్టిస్ చట్టం ప్రకారం మైనర్ నిందితులపై కూడా న్యాయపరమైన చర్యలు ఉంటాయి. ఈ చట్టం పిల్లల సంరక్షణతో పాటు నేర నిరోధాన్ని లక్ష్యంగా చేసుకుని పని చేస్తుంది.

**స్వాధీనం చేసుకున్న వస్తువులు..**

పోలీసులు జువెనైల్ వద్ద నుంచి పంచుల సమక్షంలో కింది వస్తువులను స్వాధీనం చేసుకున్నారు: హత్యకు ఉపయోగించిన గొడ్డలి శవాన్ని పూడ్చుడానికి వాడిన గడ్డపార ఇనుప సలాకలుకేసు దర్యాప్తును వేగవంతం చేసి, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా జరిపి, నిందితుడిని త్వరగా పట్టుకోవడంలో కృషి చేసిన భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్, ముధోల్ ఇన్స్పెక్టర్ మల్లేష్, ఎస్ఐలు అశోక్, పెర్సిస్, నరేష్, జుబేర్, కానిస్టేబుల్స్ చౌహాన్ కృష్ణ, శ్రావణ్ లను జిల్లా పోలీస్ అధికారి జి. జానకి షర్మిల అభినందించారు.

# గూగుల్ తో గేమ్ చేంజర్ కాబోతున్న విశాఖ -మంత్రి సుభాష్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం) చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... అక్టోబర్ 15..నిజం చెపుతాం న్యూస్... గూగుల్ సెంటర్ ఏర్పాటుతో విశాఖపట్నం విశ్వనగరంగా ఎదిగేందుకు మరో అడుగు ముందుకు పడిందని రాష్ట్ర కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖమంత్రి నారా లోకేష్ ల కృషి వల్లే ఇది సాధ్యమైందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి ఈ కొత్త సాంకేతికత ఉపయోగపడుతుందన్న ఆశా భావాన్ని సుభాష్ వ్యక్తం చేశారు. గూగుల్ సంస్థ విశాఖలో హైపర్ స్కిల్ డేటా సెంటర్ ఏర్పాటుతో విశాఖపట్నం గేమ్ చేంజర్ గా మారబోతోందని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు అంటే ఐటీ.. ఐటీ అనేలా విశాఖనగరం రూపుదిద్దుకోబోతోందని ఆయన తెలియజేశారు. ఏఐ టెక్నాలజీని సైతం విశాఖకు నిలయంగా మలిచే ప్రయత్నం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ బలమైన పునాదులు వేస్తున్నారని మంత్రి సుభాష్ కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల పాలనలో ఏకంగా దాదాపు 11లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని, ఒక్కగూగుల్ సంస్థే లక్ష 33 వేల కోట్ల రూపాయలను పెట్టుబడి పెడుతోందంటే అది బాబు గ్యారెంటీకి



దిక్సూచిగా నిలుస్తుందని వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ఇప్పటికే అభివృద్ధి పథంలో సాగుతున్న విశాఖ రూపురేఖలు ఈ డేటా సెంటర్ తో పూర్తిగా మారిపోతాయన్న ఆకాంక్షను సుభాష్ వ్యక్తం చేశారు.అటు ఉత్తరాంధ్ర వారికే కాకుండా కోస్తా జిల్లాలోని ఐటి నిపుణులకు ఈ సెంటర్ ద్వారా ఉపాధి లభిస్తుందన్నారు. భారత డిజిటల్ ఎకానమీని సమూలంగా మార్చేందుకు ఈ కేంద్రం ప్రేరకం అవుతుందని మంత్రి తెలియజేశారు. సీఎం చంద్రబాబు చొరవ, లోకేష్ శ్రద్దాసక్తులకు మంత్రి సుభాష్ అభినందనలు తెలియజేశారు

# ద్రాక్షారామ భీమేశ్వర స్వామి హుండీ ఆదాయం లెక్కింపు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (ద్రాక్షారామ)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... అక్టోబర్ 15.. నిజం చెపుతాం న్యూస్.. రామచంద్రపురం మండలం ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబా సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం ద్రాక్షారామం ఈరోజు దేవస్థానంలో హుండీల లెక్కింపు కార్యక్రమం జరిగినది. 05-07-2025 నుంచి 15-10-2025 వరకు అనగా 102 రోజులకు గాను ఆలయ హుండీల ద్వారా ఆదాయం రూ.24,72,056/- రూపాయలు బంగారం గ్రా 2.200మిల్లి గ్రాములు,వెండి 99 గ్రాములు వచ్చినట్లు, అన్నదానం హుండీ ద్వారా 1,64,675/- రూపాయిలు వచ్చినట్లు దేవస్థాన సహాయ కమిషనర్ అల్లు వెంకట దుర్గాభవాని బుధవారం విలేకరులకు తెలియజేశారు.ఈ కార్యక్రమన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శ్రీ వి. సత్యనారాయణ పర్యవేక్షించారు. కార్యక్రమంలో రామచంద్రపురం డివిజన్ తనిఖీదారులు బాలాజీ రాంప్రసాద్,గంగవరం గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వాహణాధికారి



వి.బాలకృష్ణ,వెల్ల గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వాహణాధికారి వై వి వి సత్యనారాయణ, అర్చకులు,సిబ్బంది సేవా సిబ్బంది,భక్తులతో పాటు పెంకే సాంబశివరావు,ఆళ్ల బుజ్జి, దవులూరి రామకృష్ణ ,అల్లం రామకృష్ణ నవీన్ ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సిపిఆర్ పై అవగాహన సదస్సు

**- ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ నిశాంత్ రావు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు, అక్టోబర్ 15 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యాధికారి ఆదేశాల మేరకు సిపిఆర్ వారోత్సవాల సందర్భంగా మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఎంజెపిటిబిసీ - బాలుర వసతిగృహ విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ నిశాంత్ రావు ప్రధాన అతిథిగా పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా గుండె సంబంధిత వ్యాధుల కారణంగా అత్యధిక మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరు గుండెపోటు వంటి అత్యవసర సమయంలో సిపిఆర్ (హృదయ-శ్వాస పునరుద్ధరణ పద్ధతి) తెలుసుకుంటే ప్రాణాలను



రక్షించగలరని అన్నారు.మన చుట్టుపక్కల ఎవరికైనా అకస్మాత్తుగా గుండెపోటు వచ్చినప్పుడు వెంటనే సిపిఆర్ చేసి, అంబులెన్స్ సహాయంతో సమీపంలోని ఆసుపత్రికి తరలిస్తే ప్రాణాలను కాపాడవచ్చని డాక్టర్ నిశాంత్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలికను రక్షిద్దాం... బాలికను చదివిద్దాం

కాకినాడ, అక్టోబర్ 15 (నిజం ప్రతినిధి):మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి హెచ్ లక్ష్మి ఆదేశాల మేరకు పిఠాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ దుర్గాదేవి ఆధ్వర్యంలో గొల్లప్రోలు గ్రామం జిల్లా ప్రజా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు ఐ సి డి యస్ ప్రాజెక్ట్ పిఠాపురం మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంయుక్తంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం అంతర్జాతీయ బాలికా దినోత్సవం అక్టోబర్ 11న నిర్వహించడం జరుగుతుంది. ప్రతీ సంవత్సరం ఒక అంశంపై అవగాహన కల్పించడం, ఈ సంవత్సరం "బాలికగా నాతోనే మార్పు - రండి ముందుకు " అనే అంశం పై అవగాహన కల్పించడం జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు, విద్య, పోషణ, చట్ట పరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్య వివాహం పై, వివక్షత పై అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, బాల్యవివాహాలు వల్ల జరిగే అనర్థాలను నివారించి, వారి హక్కులను తెలియ జేసేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించింది అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి .దుర్గారాణి , ఐసిడియస్ సూపర్వైజర్ కె . మానస దేవి పాఠశాల సి.హెచ్. సూర్య ప్రకాష్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు అంగన్వాడీ కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.



# ఫోటో గ్రాఫర్ (రిపోర్టర్) పల్లెపొంగు ఉపేందర్ కి ఆర్థిక సహాయం చెసిన మండల అధ్యక్షులు సామల కోటెశ్వరావు

పాలేరు,ముదిగొండ.అక్టోబర్ 15 ( నిజం చెపుతాం న్యూస్) ముదిగొండ మండలం ఫోటోలు మరియు వీడియో గ్రాఫర్ మండలం అసోసియేషన్ ముదిగొండ మండలానికి మరియు చెందిన ఫోటో మరియు వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యుడు న్యూ లక్ష్మిపురం పల్లెపొంగు ఉపేందర్ ఆరోగ్య సమస్యల కారణంగా (షుగర్ సమస్య) తన వృత్తిని కొనసాగించలేకపోతున్నారుఈ సందర్భంలో ఉపేందర్ కి ఆర్థిక సాయం రూపంలో ₹16,000/- ముదిగొండ మరియు మండల ఫోటోలు మరియు వీడియో గ్రాఫర్ అసోసియేషన్ తరపున అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు, ఖమ్మం టౌన్ సీనియర్ ఫోటోగ్రాఫర్స్, అలాగే ముదిగొండ మండల ఫోటో మరియు వీడియో గ్రాఫర్ మిత్రులు సహాయం చేశారు.సహకరించిన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు సామల కోటేశ్వరరావు, కోశాధికారి మేకపోతుల చందు, ఉపాధ్యక్షులు తలారి కాంతారావు, తలారి ప్రకాష్, గౌరవ సలహాదారుడు షేక్ సైదులు,తోటి ఫోటోగ్రాఫర్: అశోక్ పొడుగు,మరియు అనేక మంది ఫోటో మరియు వీడియో గ్రాఫర్ మిత్రులుముదిగొండ మండల అధ్యక్షులు సామల కోటేశ్వరరావు ఈ కార్యక్రమానికి హాజరైన, సహకరించిన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# విద్యుత్ షార్ట్ సర్కితో ఇంట్లో సామాగ్రి కాలిపోయి వారికి ఆర్థిక సాయం

**- మాజీ కౌన్సిలర్ కౌన్సిలర్ రణ పంగ నాగయ్య.**

నేరేడుచర్ల, అక్టోబర్ 15/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల పట్టణంలోని 8 వ వార్డు పరిధిలోని రామాపురం 08 వార్డులో షార్ట్ సర్క్యూట్ తో ఇంట్లోని సామాగ్రి దగ్ధమైన, యజమాని శ్రీరాముల వెంకటేష్ కుంటుబానికి కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రధాన కార్యదర్శి మాజీ వార్డు కౌన్సిలర్ రణపంగ నాగయ్య 5 వేల రూపాయలు నిత్యావసర సరుకులను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంట్లోని సామాగ్రి పూర్తిగా కాలిపోయిందని,లక్షన్నర వరకు ఆస్తి నష్టం జరిగిందని,కూలి పని చేసి బ్రతికే శ్రీరాముల వెంకటేష్ కుటుంబాన్నిప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో,గోపాల్, తిరుపయ్య, భాగ్యమ్మ జయమ్మ, చిన్నయ్య, రామస్వామి తదితరులు పాల్గొన్నారు



# గాలికుంటూ నివారణకు ఉచిత టీకాలు

తలమడుగు అక్టోబర్ 15 ( నిజం చెపుతాం ప్రతినిధి ): ప్రభుత్వం అందించే ఉచిత గాలికుంటూ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారిణి లావణ్య తెలిపారు బుధవారం పల్లిబి పల్లికే గ్రామాలలో పశువులకు గాలికుంటూ టీకాలు వేశారు ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ పాడి రైతులకు అధిక నష్టం చేకూర్చే గాలికుంటు వ్యాధిపై రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు పశువులకు గాలికుంటూ వ్యాధి రాకుండా ముందస్తు చర్యలో భాగంగా ఈ టీకాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని మండల వ్యాప్తంగా ఉన్న పశువులకు వ్యాధి నివారణ చర్యలో భాగంగా జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లో నెల రోజుల పాటు ఈ గలీకుంటూ నివారణ టీకాల కార్యక్రమం జరుగుతుంది అని అందులో భాగంగా బుధవారం పల్లిబి పల్లికే గ్రామాలల్లో ఈ గలీకుంటూ టీకాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని నెల రోజుల పాటు జరిగే ఈ టీకాల కార్యక్రమాన్ని రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమం లో రైతులు తదితరులు పాల్గొన్నారు

